www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

**సంప్రదించాల్సి నెంబర్**

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 05 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | మంగళ వారం -06- 2025 | పేజీలు : 10 | వెల : రూ.5.00



## సీఎంను కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, జూన్ 9 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర మంత్రి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కుటుంబ సమేతంగా కలుసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఇవాళ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా మీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. మంత్రివర్గంలో తనకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మంత్రి సతీమణి లలితతో పాటు కుమారులున్నారు.



## కొత్త మంత్రులకు శాఖల

# కేటాయింపు

2వ పేజీలో...

**శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం**
**అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం**
**అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం**

హైదరాబాద్,జూన్9 : మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించను న్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## ట్రంప్‌తో వివాదం..

## కుమారుడు ఎలాన్ మస్క్‌కు తండ్రి ఎర్రోల్ మస్క్

# కీలక సూచన

- డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య తీవ్రస్థాయిలో బహిరంగ వివాదం
- రిపబ్లికన్ల పన్ను బిల్లుపై మస్క్ విమర్శలతో మొదలైన గొడవ
- ట్రంప్ గెలుపు తనవల్లేనని, ఎప్స్టీన్ ఫైల్స్‌లో ఆయన పేరుందని మస్క్ ఆరోపణ
- మస్క్‌పై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు.. ప్రభుత్వ కాంట్రాక్టుల రద్దు హెచ్చరిక
- వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని కొడుకుకు సూచించిన ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రోల్
- వివాదంతో టెస్లా షేర్ల విలువలో తగ్గుదల, మస్క్ కంపెనీలపై ప్రభావంపై ఆందోళన

2వ పేజీలో...



## న్నికల డేటాను ఎప్పటికి అందిస్తారో ఇసి చెప్పగలదా ?

**లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ : హర్యానా, మహారాష్ట్రల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికి అందిస్తారో చెప్పగలరా అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రశ్నించారు. హర్యానా, మహారాష్ట్రలకు సంబంధించిన ఓటర్ల జాబితా డేటాను వెల్లడించాలన్న ఇసి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ.. ఈ నిర్ణయం " గొప్ప మొదటి అడుగు" అని అన్నారు. ఎన్నికల సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లో అందించే కచ్చితమైన తేదీని ప్రకటించాలని ఇసిని కోరారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు 2009 నుండి 2024 వరకు హర్యానా మరియు మహారాష్ట్రల ఓటర్ల జాబితాను వెల్లడిస్తామన్న ఇసి ప్రకటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు ఆదివారం స్పందించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్‌కు రాహుల్ ఇప్పటి వరకు లేఖ రాయలేదని, సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరలేదని పేర్కొన్నాయి. ఆయన అధికారికంగా లేఖ రాసినపుడే ఇసి స్పందిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి.



## నిబంధనల మేరకే

## కాళేశ్వరం

# నిర్మాణం

2వ పేజీలో...

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

హైదరాబాద్,జూన్9 : మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు.

## ఎసిబి విచారణకు మనీష్ సిసోడియా గైర్హాజరు



న్యూఢిల్లీ : అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) విచారణకు ఆప్ నేత, మాజీ మంత్రి మనీష్ సిసోడియా గైర్హాజరయ్యారు. సిసోడియా సోమవారం విచారణకు హాజరుకాలేరని ఆయన న్యాయవాది తెలిపారని ఎసిబి వర్గాలు తెలిపాయి. మరోరోజు విచారణ కోసం సమన్లు పంపనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. రూ.2,000 కోట్ల తరగతి గదుల కుంభకోణంలో జూన్ 6, 9 తేదీల్లో విచారణకు హాజరుకావాలంటూ ఆప్ నేతలు సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాలకు ఎసిబి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. జూన్ 6 (శుక్రవారం) సత్యేందర్ జైన్ విచారణకు హాజరయ్యారు. ఐదుగంటలకు పైగా ఎసిబి ప్రశ్నించింది.




# వ్యాపారమే

2వ పేజీలో...

**అధికా ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు**

విజయవాడ,జూన్9 : ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.



## 2.99 లక్షల కోట్లతో అమృత్ 2

# అమలు చేస్తున్నాం

- అమృత్ 1 అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం.
- చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో, వాటర్ ఇంప్రూవ్ మెంట్, స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన.
- స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్..

2వ పేజీలో...

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే




మొదటిపేజీ తరువాయి...

విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు-పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ- షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉ ంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

# కుమారుడు ఎలాన్ మస్క్‌కు తండ్రి ఎర్రోల్ మస్క్ కీలక సూచన

మొదటిపేజీ తరువాయి...

**ఢిల్లీ,:** ఒకప్పుడు అత్యంత సన్నిహితంగా మెలిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్ బిలియనీర్, ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు అనూహ్యంగా దెబ్బతిన్నాయి. వీరిద్దరి మధ్య చెలరేగిన తీవ్రమైన బహిరంగ వివాదం ఇప్పుడు వాషింగ్టన్, వాల్ స్ట్రీట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామం ఇరు వర్గాల్లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వివాదంపై ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రోల్ మస్క్ తాజాగా స్పందించారు. తన కుమారుడు ఈ వివాదానికి ముగింపు పలకాలని ఆయన కోరారు. 'ఈ గొడవ చల్లారేలా చూసుకో' అని తాను ఎలాన్‌కు సందేశం పంపినట్లు ఎర్రోల్ తెలిపారు. తన కుమారుడి ప్రవర్తనకు తీవ్రమైన ఒత్తిడి కారణమై ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదంలో తన కుమారుడిపై ట్రంప్ కచ్చితంగా పైచేయి సాధిస్తారని ఎర్రోల్ తెలిపారు. "అమెరికాలో మెజారిటీ ప్రజలచే ఎన్నుకోబడినందున ట్రంప్ కచ్చితంగా విజయం సాధిస్తారు" అని ఆయన జోస్యం చెప్పారు. గత వారం రిపబ్లికన్ల పన్ను, బడ్జెట్ బిల్లుపై ఎలాన్ మస్క్ చేసిన విమర్శలతో ఈ వివాదానికి బీజం పడింది. గురువారం నాటికి ఈ గొడవ తారాస్థాయికి చేరింది. ఇరువురూ సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు, దూషణలు చేసుకున్నారు. తన మద్దతు లేకపోతే ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచేవారే కాదని మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా, సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ కు సంబంధించిన ఫైల్స్‌లో ట్రంప్ పేరు కూడా ఉ ందని మస్క్ ఆరోపించడం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. మస్క్ ఆరోపణలపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. మస్క్‌కు చెందిన కంపెనీలకు ఇచ్చిన ప్రభుత్వ కాంట్రాక్టులను రద్దు చేస్తామని



హెచ్చరించారు. అంతేకాకుండా బిలియనీర్‌కు పిచ్చి పట్టింది అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ బహిరంగ వివాదం ఇప్పటికే ఆర్థికంగా కూడా తీవ్ర ప్రభావం చూపింది. టెస్లా కంపెనీ షేర్ల విలువ బిలియన్ల డాలర్ల మేర పడిపోయింది. అయితే, వైట్‌హౌస్ నుంచి సయోధ్యకు సంకేతాలు వెలువడటంతో శుక్రవారం షేర్ల విలువ కొంతమేర కోలుకుంది. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కేవలం 130 రోజుల పాటు వైట్‌హౌస్‌లో వ్యయ నియంత్రణ అధికారిగా మస్క్ సేవలందించారు.

ఈ హోదా ద్వారా మస్క్ వ్యాపార సామ్రాజ్యం గణనీయంగా లబ్ధి పొందే అవకాశాలున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రక్షణ రంగ కాంట్రాక్టర్‌గా స్పేస్‌ఎక్స్ స్థానం, ఫెడరల్ బ్రాడ్‌బ్యాండ్ సబ్సిడీల కోసం స్టార్‌లింక్ ఆశలు, టెస్లాలో భద్రతా సమస్యల నిర్వహణ వంటి అంశాలపై ఈ వివాదం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం


మొదటిపేజీ తరువాయి...

కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు?మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉ న్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్ల ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషన్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు



మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్ల మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ



తిరుమల,జూన్9 : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు.

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

మొదటిపేజీ తరువాయి...

దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉ న్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్న ట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచే స్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

## ముంబైలో ఘోర విషాదం

### పట్టాలు దాటుతుండా ఐదుగురు దుర్మరణం

ముంబై,జూన్9 : రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు-చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా
లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...

కరీంనగర్: అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్, స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది.2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద 2015-16 నుండి 2019-20 వరకు, కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్‌ఈడీ లైట్లను మార్చుకోగలిగినం.అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది.మన రాష్ట్రం విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీ ప్రభుత్వం కేటాయించింది.ఉ మ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 ఐఒ ఇఒఃఖీ ఇఃబీఎ ఇఒాఖీ లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం.నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో దూరదృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్, పథకాన్ని ప్రారంభించారు.వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.

### జిల్లాలో 31 వేల 702 మంది

# రైతుల ఖాతాలలో 360 కోట్ల రూపాయల జమ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 31 వేల 702 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 99 వేల 383 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాల్లో 360 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్ లోని 68 మిల్లులకు,పెద్దపల్లి లోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించి ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో 1 లక్షా



99 వేల 383 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78 శాతం అంటే 54 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు.

# బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** జిల్లాలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, ఎవరైతే 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సమిష్టిగా



కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్ ఓ. రామ్మోహన్, డిసిపిఓ ఆనంద్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ పాల్గొన్నారు.

# నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.నూతన బూత్ స్థాయి అధికారులకి శిక్షణ అందించాలని ,బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు / ఒప్పంద ఉపాధ్యాయులు / అంగన్వాడి టీచర్లు / ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఈనెల 25వ తేదీ నుండి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో



బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, 25వ తేదీ వరకు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారుల నియామకంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ కారిడార్ పేరుతో జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలి

**తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కెస్లాగూడ లో నిరసన**

**టైగర్ జోన్ ఏర్పాటును విరామించుకోవాలని**

**తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్**

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి09:** కుంరం భీం జిల్లాలో టైగర్ జోన్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం విరామించుకోవాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ అన్నారు. సోమవారం మండలంలోని కెస్లా గూడ గ్రామంలో గ్రామస్థులతో కలిసి టైగర్ జోన్ కి వ్యతిరేకంగా నల్ల జెండాతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసికులు గ్రామ గ్రామాన నల్లజెండాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసే విధంగా అటవీ శాఖ అధికారులకు కనువిప్పు అయ్యే విధంగా నిరసన చేపట్టి నట్లు పేర్కొన్నారు. ఆదివాసి హక్కులను, చట్టాలను కాలరాసే విధంగా అటవీశాఖ అధికారులు టైగర్ కారిడార్ పేరిట తీసుకొచ్చిన జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అడవిని నమ్ముకుని, అడవిని దేవతగా కొలుస్తూ తరతర తరాలుగా అడవిని కాపాడుతూ వస్తున్న ఆదివాసుల పై అటవీ శాఖ అధికారులు దౌర్జన్యం చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వ్యవసాయం చేయకుండా పశువుల మేతకు వెళుతున్న కా ప రులను భయపడుతూ, ఆదివాసీ గ్రామాలలో రోడ్లకు వంతెనలకు అనుమతులు అనే నెపంతో అడ్డుకుంటున్నారని తెలిపారు. ఆదివాసి చట్టాలను ఏమాత్రం గౌరవించకుండా మధ్యలో వచ్చిన చట్టాలను తీసుకొచ్చి కొత్త చట్టాలను



తీసుకొచ్చి ఆదివాసి హక్కులను చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. జీవో నెంబర్ 49 పేరిట టైగర్ కారిడార్ వలన ఏజెన్సీ ప్రాంతం అంతట అటవీ అటవీశాఖ ఆధీనంలో తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంత గ్రామాలను ఖాళీ చేసే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. వెంటనే ఆ ఆలోచనను మానుకొని జీవో నెంబర్ 49 టైగర్ జోన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేస్లాగూడ గ్రామ పటేల్ కుంరం నాగోరావు, యువజన సంఘం నాయకులు ఆత్రం విశ్వేశ్వరరావు , సీడం నాగరావు, కినక జ్యోతిరాం, పేసా కమిటీ మొబిలైజర్ పంద్రం యశ్వంత్ రావు ,గ్రామ పెద్దలు ఆత్రం దినకర్షవ్, కుంరం సెద్మరావ్, ఆత్రం సుంగు, మరియు యువకులు కుంరం సంపత్ రావు, కినక భీంరావ్, ఆత్రం హనుమంత్ రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోల్ టాక్స్ నూతన విధానాన్ని రద్దు చేయాలి

**ఐ,ఎన్,టి,యు,సి,జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్,**

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

**జననినాదం,ఆసిఫాబాద్ 09:** నూతనంగా అమలుపరుస్తున్న పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలని ఐ,ఎన్,టి,యు,సి,జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్,టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరోజ్ గార్డెన్ లో జిల్లాలోని కేబుల్ ఆపరేటర్ యూనియన్ సమావేశంలో హాజరై వారు మాట్లాడాతూ నూతన పోల్స్ టాక్స్ విధానంతో కేబుల్ ఆపరేటర్లకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థలో కేబుల్ ఆపరేటర్లు కొట్టుమిట్టాడుతూ జీవనం కొనసాగిస్తున్నారని నూతన పాలసీల ద్వారా వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు. కేబుల్ ఆపరేటర్లకు కేబుల్ వైర్ సవరణ కొరకు సమయం ఇవ్వాలని, కేబుల్ ఆపరేటర్లకు క్యాటగిరి 1 క్రింద గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేబుల్ ఆపరేటర్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించి కేబుల్ ఆపరేటర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై త్వరలో కార్యాచరణ రూపొందించి ఉద్యమించడం జరుగుతుందన్నారు.



**కేబుల్ ఆపరేటర్ల హడక్ కమిటీ ఎన్నిక...**

కేబుల్ ఆపరేటర్ల హడక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేబుల్ ఆపరేటర్ సంఘం ముఖ్య సలహాదారులుగా అల్లూరి లోకేష్, అబ్దుల్ రహమాన్, కన్వీనర్ గా సాజిద్, కో కన్వీనర్ గా జుంగోని అశోక్ గౌడ్, సభ్యులుగా అబ్దుల్ వహీద్ ఖాన్, దిలీప్, కిరణ్, స్వప్న, సంపత్, జమీల్, సాయి కృష్ణ, నగేష్ లను ఎన్నుకున్నారు.

# రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టండి

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**జననినాదం, భైంసా 09:** వర్షాకాలం నేపథ్యంలో గుంతలమయమైన రోడ్ల వల్ల ప్రజానికానికి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను సోమవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అదేశించారు. తక్షణమే నివేదికలు ఇవ్వాలని ఎక్కడైతే వంతెనలు, అవసరమో గుర్తించాలని సూచించారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ఆర్టీసీ బస్సులు, ఆటో లు నడిచేలా గుంతలు పూడ్చలన్నారు. మండలాల వారీగా పంచాయతీరాజ్ ఇంజనీర్ల సమస్య విషయమై చర్చించారు. మరమ్మత్తులకు ఎంత అవసరమో తక్షణమే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. సమావేశం లో పంచాయత్ రాజ్ ఇ.ఇ. చందుజాదవ్ తో పాటు అన్ని మండలాల ఎ.ఇ లు పాల్గొన్నారు.

**వారం రోజుల్లో జన్న రైతులకు డబ్బులు**

వారం రోజుల్లో జన్న రైతులకు కొనుగోలు డబ్బులు ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియ జేశారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్, మార్కెటింగ్ ఎం.డి. శ్రీనివాస్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడనని, ఖరీఫ్ ప్రారంభం అయిన తరుణం లో రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకోవాలని విన్నవించడం జరిగిందన్నారు.

# శత్రువులు ఎక్కడో ఉండరు...

**టీడీపీ నేతలకు పక్కలో బల్లెంగా నేతలు**

గుంటూరు, జూన్ 9,: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది. ఈ ఏడాదిలోనే తెలుగుదేశం పార్టీకి చెందిన అనేక మంది కార్యకర్తలు, నేతలు హత్యకు గురయ్యారు. అయితే అనేకచోట్ల టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ హత్యలకు కారణమని గుర్తించారు. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసును పరిశీలించినా, తర్వాత జరిగిన పల్నాడు జంట హత్య కేసులను చూసినా.. తర్వాత తాజాగా అనంతపురంలో టీడీపీ నేత సుధాకర్ నాయుడు హత్యకు కుట్ర కోణం పరిశీలించినా వీటి వెనక ఒకే పార్టీకి చెందిన నేతలుండటం విశేషం. ఆధిపత్య పోరు, అనేక విషయాల్లో భాగస్వామ్యం మధ్య తలెత్తిన విభేదాలు వంటివి ఈ ఘటనలకు కారణాలుగా చెబుతున్నారువీరయ్య చౌదరి హత్యను పరిశీలిస్తే మద్యం, ఇసుకతో పాటు అనేక కాంట్రాక్టు పనులకు తమకు అడ్డుతగులుతున్నారని సొంత సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలే హత్యచేయించారు. పల్నాడు జంట హత్యలు చేసింది కూడా టీడీపీ నేతలే. అయితే దీని వెనక వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు అతని సోదరుడు ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ జంట హత్యలకు పాల్పడింది మాత్రం టీడీపీకి చెందిన వారే కావడం విశేషం. ఇక తాజాగా అనంతపురంలో సుధాకర్ నాయుడును హత్య చేయడానికి భారీ స్కెచ్ వేశారు. దీని వెనక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు ఉన్నారన్న ఆరోపణలు బలంగా వినిపించడంతో అధినాయకత్వం కూడా సీరియస్ అయింది. గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అధినాయకత్వం టిక్కెట్ ఇచ్చింది. కూటమికి గత ఎన్నికలలో ఫుల్లు హవా రావడంతో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎన్నికయ్యారు. మొన్నటి ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గెలుపు కోసం సుధాకర్ నాయుడు తీవ్రంగా శ్రమించారు. సుధాకర్ నాయుడుకు కూడా దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల సమయంలో ప్రాధాన్యత ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఇద్దరూ టీడీపీ నేతలే కావడంతో పెద్దలకు ఈ సమాచారాన్ని పోలీసులు అందించారు. సుధాకర్ నాయుడును ఎస్పీ జగదీశ్ పిలిచి విచారించారు.సుధాకర్ నాయుడును హత్య చేసేందుకు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరులు ప్లాన్ చేశారని పోలీసులు రహస్యంగా విచారణ జరిపి నివేదిక పంపారు. దీంతో ఇద్దరు టీడీపీ నేతలు కావడంతో పాటు ఇద్దరి నేతల అవసరం పార్టీకి ఉండటంతో టీడీపీ నాయకత్వం అమరావతికి రావాలని పిలిచినట్లు తెలిసింది. ఇద్దరిలో ఎవరిది తప్పు అన్నది తేల్చి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాణాలు తీసుకునేంత స్థాయిలో విభేదాలు ఎందుకు వస్తున్నాయన్న దానిపై ప్రస్తుతం టీడీపీ నాయకత్వం దృష్టి పెట్టింది. ఇసుక, మద్యం వ్యాపారాలతో పాటు మరికొన్ని కాంట్రాక్టు పనుల విషయంలోనే వివాదాలు పెరిగి అవి కక్ష పెంచుకునేందుకు దారి తీస్తున్నాయని భావించిన అధినాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి పరిస్థితులు ఉన్న చోట్ల ముందు జాగ్రత్తలు తీసుకుని నేతల మధ్య విభేదాలను తొలగించే బాధ్యతను ఇన్ చార్జి మంత్రులకు అప్పగించే అవకాశముంది.

# ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులను పొట్టన పెట్టుకోవడం సరికాదు

**ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



**జననినాదం,బోథ్09:** మండలంలోని పొచ్చేర గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత మైలారపు అడెల్లు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్కౌంటర్ లో మృతి చెందాడు. వారి అంత్యక్రియలు సోమవారం ఆయన స్వగ్రామం పొచ్చేర లో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అంతక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతక్రియలకు రూ.పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టన పెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అడెల్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ద్వారా బడి వయసు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండేలా చర్యలు

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమము ద్వారా బడి వయసు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం తెలిపారు. ఆదివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దండేపల్లి మండలం కొర్విచెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో పాఠశాల నుండి భీమన్నగూడ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించడం, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించడం, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవడం, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్ లోని కొమురంభీం కాంప్లెక్స్ లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయడం, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించడం జరుగుతుందని తెలిపారు. నవ సాక్షర భారత్ లో భాగంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని వివరిస్తూ

## సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్ లో %https:// tgobmms.cgg gov.in% లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ మా తాతగారి పేరిట గల భూమిని వారసుడైన మా నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్సేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమి ఆయన మరణించినందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఇట్టి భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది



**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 09:** రాష్ట్రంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కఅషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివఅద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకఅష్ణారావు, పంచాయితీ రాజ్ కార్యదర్శి లోకేష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణి, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కఅషి చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బడి వయసు ఉన్న ప్రతి ఒక్కరు పాఠశాలలలో ఉండే విధంగా కఅషి చేయడం జరుగుతుందని, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరుగుతుందని, అంగన్వాడీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చేరే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగిందని, పాఠశాలలలో పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడంతో పాటు బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వసతి గఅహాలలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద వంటశాలల నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలను సందర్శించి పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై పర్యవేక్షించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్లు, వివిధ సంఘాల నాయకుల సమన్వయంతో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా కఅషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 వేలమంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 30.24 లక్షల పాఠశాల విద్యార్థులకు యూనీఫార్మ్ తయారు చేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇప్పటి వరకు 12 లక్షల 83 వేల దుస్తులు తయారు చేయడం జరిగిందని, పాఠశాలల ప్రారంభానికి ఒక జత దుస్తులు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని తెలిపారు. 110 కోట్ల రూపాయల వ్యయంతో 22 ఇందిరా మహిళా భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు 6 నుండి 10 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించాలని, రహదారులకు సమీపంలో ఉండేలా చూడాలని, మాసాంతం లోపు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని భూములలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్టోబర్ 2వ తేదీలోగా ప్రారంభించేలాగా చర్యలు తీసుకోవాలని, వచ్చే 10 రోజులలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి దివ్యాంగులకు యు. డి. ఐ. డి. ద్వారా ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందని, 21 దివ్యాంగ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ సంఘాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సమావేశాలు నిర్వహించి మారుమూల అటవీ గ్రామాల మహిళలను ప్రోత్సహించాలని,నవంబర్ 19వ తేదీలోగా నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెర్ప్ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను తరచుగా సందర్శించి పిల్లల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించాలని, పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడి పాఠశాలల ప్రారంభం రోజున ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందని, విద్యార్థులు తల్లిదండ్రులతో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను అంగన్వాడీలలో కల్పించడం జరుగుతుందని, అద్దె భవనాలలో కొనసాగుతున్న 1000 అంగన్వాడీ కేంద్రాలను సొంత భవనాలలోకి మార్చేందుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిది



కమాన్ పూర్ జూన్ 9.: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఎంపీపీఎస్ ,జడ్.పి.హెచ్.ఎస్ కల్వచర్ల పాఠ శాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కలవచర్ల గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు టి శోభన్ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఆహ్లాదకరమైన వాతావరణం ఉచిత పుస్తకాలు మధ్యాహ్న భోజనం యూనిఫార్మ్ డిజిటల్ బోధన చక్కని ఆటలు పాటలు స్కాలర్షిప్లు చక్కని విద్య లాంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని దానిని మన గ్రామంలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని డబ్బులు వృధా చేసుకోవద్దని బడిబాటలో వివరించడం జరిగింది అనంతరం గ్రామసభ నిర్వహించి తల్లిదండ్రులందరికీ ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలు వివరించడం జరిగింది. గత సంవత్సరం మా పాఠశాలలో వి.రిషిత ప్రథమ స్థానం 547/600,ఎం. ప్రత్యూష 547/600 మార్కులతో ద్వితీయ స్థానం లో నిలిచారని సైన్స్ లో 100/100 మార్కులు వచ్చాయని తెలపడం జరిగింది. ఈ బడి బాటలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి డి వనజ ఏ రవి కే సత్యవతి కే వెంకటేశం జి దేవేందర్ ఎం శంకర్ కే సతీష్ వై ఆండాలు, ఏ శ్రీనివాస్ కే వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణకు సహకరించాలి

**రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్**




గోదావరిఖని : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ట్రాఫిక్ ఏసిపి గా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరము ఆయన శనివారం నాడు ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రోడ్ల పైన, నగరంలోని ప్రధాన వీధుల్లో వాహనాలధాలు తమ వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. రామగుండం ప్రాంతం నిత్యము రాజీవ్ రహదారి పైన భారీ వాహనాలు రాకపోకలు ఉంటాయని వాహనాలు రద్దీ దృష్ట్యా వాహన యజమానులు డ్రైవర్లు జాగ్రత్త వాహనాలు నడపాలని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించు కోకుండా వాహనం నడితే జరిమానా విధించబడునని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బీమా, వాహన పత్రాలు కలిగి కచ్చితంగా ఉండాలని తెలిపారు.

## సింగపూర్‌లోను బీఆర్ఎస్ రజతోత్సవాలు నిర్వహిస్తాం : మహేష్ బిగాల



సింగపూర్, జూన్ 9 : రాబోయే రోజుల్లో తెలంగాణ అవిర్భావ దినోత్సవం, వివిధ కార్యక్రమాలను సింగపూర్‌లో నిర్వహించేందుకు బీఆర్ఎస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని బీఆర్ఎస్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. మహేష్ బిగాల సింగపూర్ పర్యటనలో భాగంగా తెలంగాణ ఎన్నారైలు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ అమెరికాలోని డల్లాస్ నగరంలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐల మద్దతుతో విజయవంతమైందన్నారు. ఈ తరహా కార్యక్రమాలు ఇతర దేశాల్లోనూ కొనసాగించేందుకు ఎన్ఆర్ఐ విభాగం శక్తివంతంగా ముందుకు సాగుతున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్ , రజినీకాం త్, శ్రీనివాస్, జితేందర్, పెడ్డి చంద్రశేఖర్, బోయిని సమ్మయ్య, అలెక్స్, రవీంద్ర, మణికంఠ, అవుల శివ, బాలకృష్ణ, లక్షపతి, శ్రీధర్, వినోద్, సందీప్, గంగా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్‌రెడ్డి రంగారెడ్డికి కొనసాగుతున్న బుజ్జగింపుల పర్వం..



తుర్కయంజాల్, జూన్ 9 : మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకపోవడం తో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహానికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్చరిక!

ఒక దేశ అభివృద్ధికి, సమాజ ఆరోగ్యానికి ఆ దేశ ప్రజల ఆయుర్దాయమే కొలమానం. 'జీవితం ఒక ప్రవాహం. అదెప్పుడూ ముందుకే సాగాలి, వెనుకకు కాదు' అంటారు రవీంద్రనాథ్ టాగూర్. 'వికసిత్ భారత్' అని నినాదాలిస్తున్నా%ా% ప్రజల ఆయుష్షు మాత్రం వెనకడుగు వేస్తోంది. భారతదేశంలో ప్రజల ఆయుర్దాయం తగ్గినట్లు ఇటీవల వెలువడిన గణాంకాలు ఒకింత ఆందోళనకరమైనవే. దేశవ్యాప్తంగా ప్రజల సగటు ఆయుర్దాయం తగ్గిపోవడం గత 50 ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, సమాజ ఆరోగ్య స్థితికి ప్రతిబింబాలు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఆయుర్దాయం మరింత తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం.. దేశంలో 5.5శాతం మంది మురికివాడల్లో నివసిస్తున్నారు. పోషకాహార లోపంతో పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. పట్టణాల్లో మెరుగైన వైద్యసేవలు అందుబాటులో వున్నప్పటికీ%ా% ఆధునిక జీవనశైలి వల్ల సంభవించే వ్యాధులు ఆయుర్దాయంపై ప్రభావం చూపుతున్నాయి. ఇది ఆయుష్షును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 'మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. అది ఎవరి చేతుల్లోనూ లేదు' అంటారు గాంధీజీ. భారత ప్రజల సగటు ఆయుఃప్రమాణం 70 ఏళ్లు కాగా, బంగ్లాదేశ్ 74, చైనా 79, అమెరికా 79, ఇంగ్లాండు 82, ఫ్రాన్స్ 83, జపాన్ 85, మోనాకో 86 ఏళ్లు. కానీ, ఒక్క భారత్‌లో మాత్రమే సగటు ఆయుఃప్రమాణంలో స్వల్ప తగ్గుదల నమోదైంది. కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం%ా% దేశ వ్యాప్తంగా ప్రజల ఆయుఃప్రమాణం గతంతో పోలిస్తే సగటున రెండు నెలల కాలం తగ్గినట్లు తేలింది. ఈ గణాంకాల ఆధారంగా 'డౌన్ టు ఎర్త్' ప్రచురించిన కథనం చర్చనీయాంశంగా మారింది. రెండు నెలల కాలం తక్కువగానే కనిపించినప్పటికీ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయుఃప్రమాణాల లెక్కల్లో తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. 2016-2020 మధ్య 70 ఏళ్లుగా ఉన్న జీవిత కాలం%ా% 2017-2021 మధ్య కాలంలో 69.8 ఏళ్లకు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో సగటున ఒక నెల కాలం, పట్టణ ప్రాంతాల్లో సగటున మూడు నెలల కాలపు జీవితకాలం తగ్గినట్లు తేల్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 2016-20లో 70.6 సంవత్సరాలు సగటు జీవన ప్రమాణం నమోదు కాగా, 2017-21లో 70.3 నెలల కాలం నమోదైంది. జీవన ప్రమాణాలపై పడుతున్న కోత.. ఆయుః ప్రమాణాలపై ప్రభావం చూపుతోందని ఇప్పటికే అనేక నివేదికలు చెబుతోన్న మాట. దేశంలో వాయు కాలుష్యం కూడా నానాటికీ పెరిగిపోతోంది. దీనివల్ల ప్రజల సరాసరి ఆయుర్దాయం 5.3 ఏళ్లు తగ్గిపోతుందని తాజాగా ఓ అధ్యయనం హెచ్చరించింది. 'ఆనందం అర్ణవమైతే/ అనురాగం అంబరమైతే/ అనురాగపుటంచులు చూస్తాం/ ఆనందపు లోతులు తీస్తాం..' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యంత ఆనందమయ దేశాల జాబితాలో భారత్ 118వ స్థానంలో నిలిచింది. దేశంలో మారుతున్న ప్రజల జీవనశైలికి, ఆవిరైపోతున్న ఆనందానికి ఇది నిదర్శనం.

'జీవితం ఓ ప్రయాణం అయితే, ఆయుష్షు దానికి ఇంధనం. అది క్షీణిస్తే.. మన గమ్యం ఆగిపోతుంది' అంటాడో రచయిత. పౌష్టికాహారం, కాలుష్య రహిత వాతావరణం, రక్షిత మంచినీరు, వైద్య, ఆరోగ్య సౌకర్యాలు, మానసిక ప్రశాంతత వంటి అనేక కారణాలు ఆయుఃప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. డోలీ మోతల వికసిత భారతంలోని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యులు అందుబాటులో వుండాలి. ఈ ప్రమాణాలను సాధించినప్పుడే ప్రజల ఆయుర్దాయం మళ్లీ పెరుగుతుంది. 'ప్రతి మార్పు ఒక చిన్న అడుగుతో ప్రారంభమౌతుంది' అంటారు. ప్రజా సంక్షేమానికి తిలోదకాలిచ్చి%ా% కార్పొరేట్ల సేవలో తరిస్తున్న ప్రభుత్వాలకు, గణాంకాల వెనుక గోచరిస్తున్న ఈ హెచ్చరిక ఓ గుణపాఠం కావాలి. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. 'ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమే' అంటారు విక్టర్ హ్యూగో. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే, ప్రజల ఆయుర్దాయం పెరగాలి. ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి పెద్దపీట వేయాలి. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి. అప్పుడే ప్రజల ఆయుఃప్రమాణాల్లో మెరుగుదల నమోదవుతుంది.

## 5 లక్షల మందితో యోగా



విశాఖపట్టణం, : జూన్ 21వ తేదీన ప్రధాని మోదీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకు ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. అక్కడ ఒకేరోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా ఈవెంట్ చేపట్టనున్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. విశాఖలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నాయి. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. యోగా మన జీవితంలో భాగం కావాలని? ఆయుష్ ద్వారా యోగాను ప్రతి ఒక్క ఇంటికి చేర్చేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో 2 కోట్ల మందిని భాగస్వాములను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం పేర్ల నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే కోటిపైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

## బిల్డర్లకు అదిరిపోయే గుడ్ న్యూస్

నెల్లూరు, జూన్ 9,: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారాభివృద్ధి కోసం బిల్డర్లకు బంపరాఫర్ ప్రకటించింది. బహుళ అంతస్తులకు సంబంధించిన డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను బిల్డర్లు ఇకపై వాయిదా పద్ధతిలో చెల్లించే అవకాశం కల్పించింది. ఇంపాక్ట్ ఫీజు, లేబర్‌సెస్ వంటివి విడతలవారీగా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను కూడా ఇదే పద్ధతిలో చెల్లించేలా వెసులుబాటు కల్పించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం రూ.15 లక్షలలోపు ఫీజులైతే ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది.. రూ.15 లక్షల నుంచి రూ.75 లక్షలలోపు ఫీజు 12 నెలల్లో నాలుగు విడతలుగా చెల్లించాల్సి ఉంటుంది.. 12% వడ్డీ ఉంటుంది. అలాగే రూ.75 లక్షలపైన ఉంటే 24 నెలల్లో 8 వాయిదాల్లో 12% వడ్డీతో సమాన వాయిదాల్లో చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాంతంలో ఇప్పటివరకూ 10% పుర, నగరపాలక సంస్థలకు తనఖా పెడుతున్నారు.. ఇకపై 15 శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒకేసారి ఛార్జీలను చెల్లించాల్సి రావడం తమకు ఆర్థికంగా ఇబ్బంది అవుతోందని.. ఈ రుసుముల్ని వాయిదా పద్ధతిలో జమ చేసే అవకాశం కల్పించాలని ఇటీవల ప్రభుత్వాన్ని బిల్డర్లు రిక్వెస్ట్ చేసింది. వెంటనే ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంది. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్ స్వాగతించారు, హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బహుళ అంతస్థుల యజమానులకు ఊరట దక్కనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్, బిల్డర్ల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంది. భవన నిర్మాణాలతో పాటుగా పన్నుల చెల్లింపుల విషయంలో కొన్ని వెసులుబాటు కల్పించారు. తాజాగా రుసుముల చెల్లింపుల విషయంలో కూడా వెసులుబాటు కల్పించారు. బిల్డర్లు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆనందంలో ఉన్నారు.. ఈ రుసుముల్ని వాయిదాల పద్ధతిలో చెల్లించడం తమకు సులభంగా ఉంటుందనిఅన్నారు..

## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

### అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

న్యూఢిల్లీ,జూన్9 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

## మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

అమరావతి,జూన్9 : అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతంత్ర్యం పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేరండి..



### ఉచిత పుస్తకాలు యూనిఫాం లు అందుకోండి

### ఎంఈఓ ఏదులాపురం విజయ్ కుమార్

కమాన్ పూర్ జూన్ 9. : ప్రభుత్వ పాఠశాలలో చేరి ప్రభుత్వ అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు యూనిఫారాలు నోటుబుక్కులు అందుకోవాలి అని కమాన్ పూర్ ఎంఈఓ ఏదులాపురం విజయ్ కుమార్ అన్నారు. సోమవారం బడిబాటలో భాగంగా కమాన్ పూర్ లో గ్రామసభ నిర్వహించడం జరిగింది.అనంతరము గ్రామంలోకి వెళ్లి ఎస్సీ కాలనీ, ఇస్లాంపుర, శ్రీపాద చౌక్, బస్టాండ్ ఏరియా.... మొదలగు ప్రాంతాలు ఇల్లిల్లు తిరిగి... 15 అడ్మిషన్లు నూతనముగా చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఏమీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉచిత నోటుబుక్కులు టెక్స్ట్ బుక్కులు బూట్లు అందజేయడం జరుగుతుందని అలాగే మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ కంప్యూటర్ వ్యాధులతో పాటు లైబ్రరీ మ్యాస్ ల్యాబ్ క్రీడా సామాగ్రి తో పాటు విద్యార్థిని విద్యార్థులకు కరాటే యోగలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం స్పోకెన్ ఇంగ్లీష్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన ఆరో తరగతి విద్యార్థులకు ఐఐటి నీట్ ఫౌండేషన్ డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రాజేశ్వరరావు,సతీష్, రమేష్, మల్లేశ్వరరావు, నంబయ్య, నఫీజ్ పాష, భరత్ కుమార్, శంకర్, ఈశ్వరయ్య, ఎండి ఖలీక్, రజనీవందన, రేణుక... మొదలగువారు పాల్గొన్నారు..

## ప్రజా ప్రభుత్వం లో పేదవారి సొంత ఇంటి కల సాకారం



జమ్మికు జూన్ 9: సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీలోని 8వ వార్డు 22వ వార్డు లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పోన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు, మరియు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్, లకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జాద్ మొహమ్మద్, చెంచల శ్రీనివాస్, మొలుగూరి రమేష్,యాట్ల అశోక్, పాతకాల ప్రవీణ్, రాజకుమార్,గుల్లి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు...

## 'ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలి'




నేరేడ్‌మెట్, జూన్ 9 : ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలని సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నూర్, భరద్వాజ్ సోమవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు.తుంగభద్ర ఎక్స్ ప్రెస్‌ను కాచిగూడ నుండి కాకుండా మేడ్చల్ నుండి ప్రారంభిస్తే బొల్లారం, మల్కాజిగిరి ప్రాంత వాసులకు ఉపయోగపడుతుందని, విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను అటు కర్నూల్ వరకు కానీ లేదా రాయచూరు మీదుగా మంత్రాలయం వరకు పొడిగిస్తే శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని, మల్కాజిగిరి స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని కొరారు. కృష్ణ ఎక్స్‌ప్రెస్‌ను ఆర్‌కే నగర్‌లో నిలపాలని, చర్లపల్లి నుండి పలు దిక్కుల ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా చూడాలని కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ద్వారా రైల్వే బోర్డు అనుమతులు పొందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ డివిజన్ అభివృద్ధికి తోడ్పడిన భారత ప్రభుత్వ, రైల్వే మంత్రిత్వ శాఖ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఈ సందర్భంగా నగర ప్రయాణికుల తరుపున జెడ్ఆర్ యూసీసీ మెంబర్ నూర్ అభినందనలు తెలిపారు.

## గ్రామ గ్రామాన బడిబాట

కమాన్ పూర్ ( జూన్ 9: కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రాజాపూర్ జూలపల్లి గ్రామాల్లో మడిబాట నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బడిబాట గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ , ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామంలో బడిబాడ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల ప్రత్యేక అధికారి ఎంపీడీవో గంగాల లలిత మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు రాజమౌళి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు, ఎన్నో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.




ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, ఉపాధ్యాయులు రాజు , ఉమామహేశ్వరి తన్వీర్ సుల్తానా మమత సంతోష్ మునేష్ కరోబార్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం కమ్మిన నేలలో భద్రత కోల్పోయిన బాలలు..!





**ప్రకృతి వైపరీత్యాలకు, మానవ తప్పిదాలకు ముందుగా బలయ్యేది చిన్నారులు. తమ చుట్టూ ఏం జరుగుతుందో వారికి తెలియదు. దాని పర్యవసానాలు తమపై ఎంత తీవ్ర ప్రభావం చూపుతాయో వారికి అర్థం కాదు. అయినా ఆ విపరీతాలకు వారే కేంద్రబిందు వవుతారు. గడిచిన ఐదేళ్లలో ప్రపంచంలో వివిధ దేశాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితులకు బాల ప్రపంచం చిగురుటాకులా వణికిపోతోంది. గాజా, ఉక్రెయిన్, సూడన్, మయన్మార్‌లో తలెత్తిన భీకరదాడులకు పిల్లలకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. వారు ఉద్దేశపూర్వకంగా లక్ష్యం అయ్యారు. ఓ ప్రణాళిక ద్వారా స్థానభ్రంశం చెందారు. వ్యూహాలు వేసి మరీ వారిని ఆకలితో అలమటింపజేస్తున్నారు. 'ఈ సంఘర్షణలు పిల్లలకు సాధారణం కాకూడదు. 2024 ఏడాది చిన్నారుల పాలిటి చెత్త సంవత్సరం' అని యునిసెఫ్ పిల్లల నిధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేథరీన్ రస్సెల్ ప్రపంచాన్ని హెచ్చరించడం బట్టే పరిస్థితి తీవ్రత అర్థమవుతోంది. పిల్లల సంరక్షణపై ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణ ప్రారంభమైనప్పటి నుండి నమోదైన గణాంకాల్లో కెల్లా ఈ రెండేళ్లల్లో నమోదైన గణాంకాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. 2023లో 22,500 మంది పిల్లలపై 32,990 తీవ్ర ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఈ ఏడాది ఐదు నెలల్లోనే ఆ సంఖ్య అధిగమించేందుకు సిద్ధంగా ఉంది.**

గాజా : 2023 అక్టోబరు నెల నుండి ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల్లో గాజా 'వేలాది మంది పిల్లలకు శ్మశానవాటికగా తయారైంది. బతికున్న పిల్లలకు ప్రత్యక్ష నరకంగా మారింది' అని జెనీవాలో యునిసెఫ్ ప్రతినిధి జేమ్స్ ఎల్డర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం గాజాలో మరణించిన వారిలో పిల్లలే అధిక సంఖ్యలో ఉన్నారు. ఇంకా లెక్కించని వేలాదిమంది శిథిలాల కింద చిక్కుకున్నారు. దాడులకు సుమారు 19 లక్షల మంది స్థానభ్రంశం చెందితే %-% వారిలో సగానికి పైగా పిల్లలు ఉన్నారు. శరణార్థ శిబిరాలు కూడా వారికి రక్షణ ఇవ్వడం లేదు. స్కూళ్లు, హాస్పటల్స్ కూడా బాంబు దాడుల్లో కుప్పకూలుతున్నాయి. ఈ ఏడాది జనవరి నాటికి నిరాశ్రయులు తలదాచుకుంటున్న 370 స్కూళ్లు నేలమట్టమయ్యాయి. యుఎన్ నివేదిక ప్రకారం అక్కడ నీటి లభ్యత 5 శాతానికి పడిపోయింది. ఫలితంగా డీహైడ్రేషన్‌తో పసికందులు కన్నుమూస్తున్నారు. ఆకలితో మరణిస్తున్న పిల్లల సంఖ్య కూడా ఎక్కువే. యుద్ధ వాతావరణం పిల్లల మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. వైకల్యం బారిన పడిన వారి సంఖ్య కూడా అధికం. గాజాలో పిల్లల పరిస్థితిని ఒక్క మాటలో చెప్పాలంటే 'అక్కడ బాల్యం అనే భావనే విచ్ఛిన్నమైంది. పిల్లల మనుగడ పాఠశాల విద్యని భర్తీ చేసింది. దు:ఖం వారి రోజువారీ చర్యగా మారింది'.

ఉక్రెయిన్ : 2022 ఫిబ్రవరి నుండి ఉక్రెయిన్ దేశంలో బాంబు దాడులు జరుగుతున్నాయి. 2,500 మందికి పైగా మరణించారు. వెయ్యిరోజులకు పైగా జరుగుతున్న ఈ దాడుల్లో పిల్లల భవిష్యత్తు అంధకారమైంది. నిద్రపోతున్న పిల్లలు కూడా సురక్షితంగా లేరు. వారి తలలపై నుండి మిసైళ్లు దూసుకుపోతున్నాయి. ప్రతి ఐదుగురిలో ఒక చిన్నారి తమ బంధువునో, స్నేహితున్నో కోల్పోతున్నారు. దాడి తీవ్ర స్థాయిలో ఉన్న 2022లో 4 లక్షల కంటే ఎక్కువ మంది పిల్లలు స్థానభ్రంశం చెందారు. 6 లక్షలకు పైగా విదేశాల్లో శరణార్థులుగా ఉంటేవారిలో పిల్లలే అధికం. పేదరికంపెరిగిపోయి,మూడింట రెం డొంతులమంది దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. 1600 స్కూళ్లు, 790 ఆరోగ్య కేంద్రాలు శిథిలమయ్యాయి. తరగతి గదులు బంకర్లకి ఆవాసాలుగా మారాయి. ఆన్‌లైన్ విద్య అగమ్యగోచరంగా ఉంది. పిల్లల జనాభాలో అత్యధిక మంది అభ్యసన సామర్థ్యాన్ని కోల్పోయారు. 'నా తరగతి గది డెస్క్‌లో నేను ఎప్పటికీ కూర్చోలేను. ఎందుకంటే బాంబు దాడిలో మా స్కూలు భవనం నేలమట్టమైంది' అని 15 ఏళ్ల డేవిడ్ అంటున్న మాటలను యున్ నివేదిక రికార్డు చేసింది. మరణం, విధ్వంసం మధ్య పిల్లలు దీర్ఘకాలం జీవిస్తే, వారి భవిష్యత్తు భయం గుప్పెట్లో మగ్గిపోతుందని యుఎన్ హెచ్చరించింది.సూడాన్ : ఏప్రిల్ 2023 నుండి సూడాన్‌లో సంఘర్షణ మొదలైంది. 4 లక్షల మంది చిన్నారులు స్థానభ్రంశం చెందారు. 2 లక్షలకు పైగా నిరాశ్రయులయ్యారు. లక్షమంది చిన్నారులు చాడ్, ఈజిప్ట్, దక్షిణ సూడాన్‌కి తరలిపోయారు. ఘర్షణలు మొదలైన మొదటి 11 రోజుల వ్యవధిలోనే 190 మంది పిల్లలు మృత్యువాత పడ్డారు. 1700 మందికి పైగా గాయపడ్డారు. ఏడాది ముగిసే నాటికి సుమారు 500 మంది మరణిస్తే, 700కి పైగా వికలాంగులయ్యారు. లెక్కకు రాని మరణాలు కూడా ఎక్కువే. స్కూళ్లు, హాస్పిటళ్లు శరణార్థ శిబిరాలుగా మారడమో, లేక నేలమట్టమవ్వడమో సాధారణంగా జరిగిపోతోంది. దీంతో పారిశుధ్యం లోపించి కలరా, మలేరియా, డయేరియా వ్యాధులు ప్రబలుతున్నాయి. శిబిరాల్లో ఉన్న చిన్నారులు డీహైడ్రేషన్ వల్ల కూడా చనిపోతున్నారు. సూడాన్‌లో ఆకలి సంక్షోభం తలెత్తి పిల్లలు పోషకాహార లేమికి గురవుతున్నారు. 7 లక్షల 30 వేల మందికి పైగా మరణం చివరి అంచులకు చేరుకున్నారు. ఈ సంక్షోభంతో అక్కడ మానవత్వం మసకబారింది. ఆహారం లూటీ అవుతోంది. 'పౌరులకు అందవలసిన ఆహార నదుపాయాలను కూడా నిలిపివేసి, వారి మరణానికి కారకలౌతున్నార'ని యుఎన్ రిలీఫ్ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ విచారం వ్యక్తం చేశారు. సూడాన్‌లో యుద్ధం వల్ల విద్య పూర్తిగా నిలిచిపోయింది. 10,400కి పైగా స్కూళ్లు మూతబడ్డా యి. సుమారు 2 కోట్ల మంది చిన్నారులు విద్యకు దూరమయ్యారు. అంతంతమాత్రం ఉన్న విద్యావ్యవస్థ ఇప్పుడు మరింత దిగజారింది. ప్రపంచ విద్యా సంక్షోభానికి దారి తీసే ప్రమాదముంది.మయన్మార్ : ఇక్కడ యుద్ధం పైకి కనిపించదు. కానీ 2021 సైనిక తిరుగుబాటు నుండి ఇప్పటివరకు మూడు లక్షలకు పైగా జనాభా అంతర్గత నిరాశ్రయులయ్యారు. వారిలో 40 శాతం మంది పిల్లలే ఉన్నారు. తిరుగుబాటు ప్రారంభమైన నాటి నుండి 460 మంది పిల్లలు చనిపోయారు. ఆ సంఖ్య 2024 నాటికి రెట్టింపైంది. ఆ ఏడాది 750 మంది చిన్నారులు మరణించారు. ఈ దేశం ప్రపంచంలోనే పిల్లలకు అత్యంత కలుషితమైన దేశంగా పరిగణించబడుతోంది. దేశంలో 55 శాతం మంది పిల్లలు పేదరికానికి నెట్టివేయబడ్డారు. పది లక్షల మంది పిల్లలకు ప్రాథమిక రోగనిరోధక శక్తి లోపించింది. టీకాలు అందడం లేదు. 2024లో వచ్చిన మోచా తుపాను ప్రభావానికి 3 లక్షల మందికి పైగా పిల్లలు ప్రభావితమయ్యారు. ఇక్కడి పిల్లలు హింస, ప్రకృతి విపత్తులను ఎదుర్కొంటున్నారు. కొంతమంది పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి భయపడుతుంటే, మరికొంతమంది వెళ్లేందుకు అక్కడ పాఠశాలలు నడవడం లేదు. ఇక్కడ యుద్ధం కనిపించడం లేదు. కానీ నిరంతర సంఘర్షణ, హింస, దాడులు, విపత్తుల ప్రభావం అంతకంటే తక్కువ కాదు. ఈ మొత్తం ప్రభావాలు నాలుగు దేశాల్లో ఒకేలా ఉన్నాయి. 2025 నాటికి ఈ ప్రభావం మరింత పెరిగింది. ఇక్కడ వెలుగుచూస్తున్న ప్రతి చిన్నారి వ్యథ చెదిరిపోయిన బాల్యానికి గుర్తు. పిల్లలకు విద్య, భద్రత, భావోద్వేగ స్వస్థతతో కూడిన భవిష్యత్తు చాలా అవసరం. ప్రపంచమంతా ఏకమై పిల్లలను, వారి భవిష్యత్తుని కాపాడుకోవాల్సిన తరుణమిది.

## కాంగ్రెస్ నాయకులు భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

## సట్టు తిరుమలేశ్



రాజాపేట, జూన్ 09 : ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని, వెంటనే వారు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ రాజాపేట మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని, లేకపోతే ప్రజలు మీపై తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. సంస్కారం లేకుండా మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు కండ్లు లేని కబోధులని, అవి తెరిచి చూస్తే గత పదేళ్లుగా ఆలేరులో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఇచ్చిన 420 హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. పింఛన్ పెంపు, తులం బంగారంతో పాటు రైతు భరోసాను ఎగనామం పెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. గంధమల్ల ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమేనని, అలాంటి ప్రాజెక్ట్ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంజూరైందన్నారు. యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల సైతం గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రత్యేక కృషితో కేసీఆర్ మంజూరు చేశారని గుర్తు చేశారు. శంకుస్థాపన చేసిన పనులకే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మళ్లీ శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. బీర్ల ఐలయ్యకు ఆలేరును అభివృద్ధి చేయడం చేతకాక పొద్దున లేస్తే తిట్ల పుస్తకం చదువుతున్నారన్నారు. ఆలేరు ప్రజలు ఎమ్మెల్యే తీరును గమనిస్తున్నారని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించి సత్తా చాటుకోవాలని హితవు పలికారు. లేకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ నాయకుల సహనాన్ని పరీక్షించొద్దని, వాళ్లు కన్నెర్ర చేస్తే గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరిగే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, చింతలపూరి వెంకటరామిరెడ్డి, సంధిలా భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, మేక వెంకటేశ్వర్ రెడ్డి, మరల నాగరాజు, బేదుద వీరేశం, బిళ్లకుదురు రాజు, గొడుగు రాజు, గజ్జల రాజు, బోగా హరినాథ్, లక్ష్మణ్ నాయక్, ఉప్పలయ్య గౌడ్, ఉల్లి రమేశ్, సోమలింగం గుప్తా పాల్గొన్నారు.


# డ్వాక్రా మహిళలకు లక్ష



విజయవాడ, జూన్ 9,: ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా 4% వడ్డీకే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టింది. సెర్ప్ ఆధ్వర్యంలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తారు. ఈ పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా పేరు పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ఇది కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాన్ని పిల్లల చదువు కోసమే ఉపయోగించాలి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయొచ్చు. సాంకేతిక విద్యకు కూడా ఈ డబ్బును ఉపయోగించవచ్చు. ఊరి నుంచి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్ కొనుక్కోవడానికి కూడా అనుమతి ఉంది. డబ్బును దేనికోసం ఖర్చు చేశారో రసీదులు స్త్రీనిధి అధికారులకు ఇవ్వాలి.ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు 4% వడ్డీకే రుణాలు ఇవ్వనుంది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం తీసుకోవచ్చు. పిల్లల చదువుకు భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యనఅభ్యసిం చవచ్చు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతా ల్లోని పేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలు ఇస్తోంది. అయితే, పిల్లల చదువు కోసం వడ్డీ రేటును తగ్గించారు. తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.డ్వాక్రా మహిళలు రుణాన్ని వాయిదాల రూపంలో చెల్లించవచ్చు. తీసుకున్న మొత్తాన్ని బట్టి కనీసం 24 నెలల నుంచి గరిష్టంగా 36 నెలల వరకు గడువు ఉంటుంది. ఈ పథకం కోసం ఏడాదికి రూ.200 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రుల చేతిలో డబ్బులు లేక బయట ఎక్కువ వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. వారికి చేయూతగా నిలిచేందుకు కొత్త పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని భావిస్తున్నారుమరోవైపు రాష్ట్రంలో 138 అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు రూ.11.52 కోట్లు విడుదలకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా .. ఒక్కో కేంద్రాన్ని రూ.12 లక్షలతో నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించేందుకు ఈ చర్యలు చేపట్టింది.

## జమ్మికుంట మండలంలో భూ భారతి రెవిన్యూ సదస్సులు..


జమ్మికుంట జూన్ 9: జమ్మికుంట మండలం వావిలాల ,నగురము , నాగారం, మరియు పాపక్కపల్లి గ్రామంలలో సోమవారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 161 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి తహశీల్దార్ నల్లవెంకట రెడ్డి నాయబ్, తహశీల్దార్ శ్రీనివాస్ గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్ , ఎంపీఎస్ఓ సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# ఆ పది మంది నేతలేనా..?

విజయవాడ, జూన్ 9: అధికారంలో లేనప్పుడు గుర్తింపును నేతలు కోరుకుంటారు. ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావిస్తారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షం లో ఉండగా యాక్టివ్ గా ఉన్న నేతలకు ఈసారి చంద్రబాబు కేబినెట్ లో ఎక్కువ మందికి అవకాశం దక్కిందంటారు. నిమ్మల రామానాయు డు, సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ లాంటి వారికి చంద్రబాబు మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. వీరంతా కేవలం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యాక్టివ్ గా ఉండి, అనేక కేసులు ఎదుర్కొనడమే కాకుండా తెగించి పోరాటం చేయడమే కాకుండా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాలనే ఈ అవకాశం ఇచ్చారు.. జర జాగ్రత్త పోరాడిన వారికి... సామాజికవర్గాల ను కొంత తూకం పాటించినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడిన వారికి ఖచ్చితంగా అధికారంలోకి వస్తే ప్రాధాన్యత దక్కుతుంది. అది రాజకీయాలను గమనిస్తున్న వారికి ఎవరికైనా తెలుసు. కానీ వైసీపీలో మాత్రం నేతలు అలా యాక్టివ్ గా ఉండేందుకు ఎవరూ ప్రయత్నించ డం లేదు. అధికారంలోకి వచ్చినా తమకు మంత్రి పదవి అవసరం లేదన్న భావనలో ఉన్నట్లుంది. కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. ఆర్కే రోజా, అంబటి రాంబాబు, పేర్ని నాని, కారుమూరి నాగేశ్వరరావు,గుడివాడ అమర్ నాథ్, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వాళ్లు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారు పెద్దగా కనిపించడం లేదు. అంతే కాదు పార్టీపిలుపు నిచ్చినపార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా వారి భాగస్వామ్యం అంతగా లేదు. నేతల పెర్ ఫార్మెన్స్ చూసి... ఇప్పుడ వైసీపీ అధినేత జగన్ ఈ విషయంలో ఒకింత సీరియస్ గానే ఉన్నారని తెలిసింది. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల పెర్ ఫార్మెన్స్ పై నివేదికలను తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల అంటే జూన్ 4వ తేదీన వైఎస్ జగన్ ఏపీ వ్యాప్తంగా వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కానీ అందులో కొందరు నేతలు అలా వచ్చి ఇలా వెళ్లారని తెలిసింది. కేవలం పది మంది వరకూ నేతలు మాత్రమే బాగా కష్టపడి కార్యక ర్తలను సమీకరించడంలో కానీ, జనంలోకి తమ కార్యక్రమాన్ని తీసుకె ళ్లడంలో సక్సెస్ అయ్యారని వైఎస్ జగన్ కు నివేదికలు అందినట్లు తెలిసింది. మిగిలిన వారు కొందరు అసలు కార్యక్రమంలో పాల్గొనకుం డా తమ ముఖ్య అనుచరులచేత మమ అనిపించి ఫొటోలు కేంద్ర కార్యాలయానికి పంపినట్లు పసిగట్టారు.. దీంతో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ఈసారి కష్టపడిన నేతలకు మాత్రమే కేబినెట్ లో స్థానం కల్పించే అవకాశముందన్న ప్రచారం ఊపందుకుంది. అయినా నేతలు మాత్రం కేసులకు భయపడి బయటకు రావడం లేదు. 175 నియోజకవర్గాల్లో కేవలం ఇరవై నుంచి పాతిక నియోజకవర్గాల్లోనే నేతలు యాక్టివ్ గా ఉన్నట్లు వైసీపీ అధినేతజగన్ కు అందిన నివేదికలలో తేలిందని తెలిసింది. ఈ నివేదికలను చూసిన జగన్ కూడా ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారట. రాయలసీమ ప్రాంతం లో కూడా కొందరు నేతలు బయటకు రాకపోవడంపై జగన్ సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. వారిని పిలిచి క్లాస్ పీకాలా? లేక ప్రత్యామ్నాయ ంగా మరొక నేతకు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించాలన్న దానిపై ఆలోచిస్తున్నారని పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు.

## రైతులు నూతన వ్యవసాయ విధానంపై దృష్టి సారించాలి : డాక్టర్ గోబీనాథ్



చివ్వెంల, జూన్ 09 : రైతులు నూతన వ్యవసాయ విధానంపై దృష్టి సాధించాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ గోబీనాథ్, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. సోమవారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్ట్ కిట్ ద్వారా మట్టిని పరీక్షించి పోషక లభ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపునకు రైతులు మళ్లాలన్నారు. పంట మార్పిడి అవశ్యకతను వివరించి, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా పొందే అధిక దిగుబడులను వివరించారు. కేవీకే నందు లభించే వివిధ కూరగాయలు, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువులు వాడటం వల్ల ఉపయోగాలను తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలకం ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటల్లో విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రధానంగా వరి, పత్తి విత్తన ఎంపికలో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా పెట్టుబడిని తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డి.వెంకటేశ్వర్లు, ఏఈఓలు ప్రియాంక, శైలజ, మానస, వెంకట్ రెడ్డి, రైతులు వెంకన్న, నరసింహా రెడ్డి, విష్ణువర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే.. జైలుకే..




**మందు బాబులకు జైలు శిక్షలతో పాటు జరిమానా**
**విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు**
**ఐదు నెలల్లో రూ. 15లక్షల జరిమానా, 1239 మందిపై కేసులు**

మహబూబ్‌నగర్, జూన్ 9: ఒక్కటే బీరు తాగి నా.. రెండు పెగ్గుల మందే తాగాను.. ఇంత శాతం ఎలా వచ్చింది ? అంత రాకూడదు అసలు ఇది సాధారణంగా మద్యం తాగి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన వారి మధ్య సాగే చర్చ. కానీ వాహనదారుల రక్త నమూనాల్లో 30 మిల్లీ గ్రాముల మద్యం మోతాదు దాటితే కేసు నమోదవుతుంది. శారీరకంగా బలంగా ఉంటే ఒకరకంగా.. బలహీనంగా ఉంటే మరోరకంగా ఎంజీలు నమోదవుతుంటాయి. ఇది తెలియకుండా కొంతమంది వాహనదారులు కొద్దిగానే తాగాం కదా అని వాహనాలు నడిపి పోలీసుల చేతికి చిక్కుతున్నారు. తాగి పట్టుబడే వారి విషయంలో న్యాయస్థానాలు సైతం కఠిన వైఖరి అవలంభిస్తున్నాయి. జైలు శిక్షలు విధిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ విస్తృతంగా తనిఖీలను నిర్వహిస్తోంది. ప్రధానంగా జిల్లా కేం ద్రంతోపాటు ప్రధాన పట్టణాల్లో తనిఖీలు సాగుతున్నాయి. జాతీయ రహదారి పొడవునా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి సమయాల్లో మద్యంతాగి ఎక్కువ మంది వాహనాలు నడుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదాలు సైతం అదే సమయంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. గతేడాది జిల్లా వ్యాప్తంగా 1239 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీరికి న్యాయస్థానం రూ. 27,14,300 జరిమానాలు విధించగా 9 మందికి జైలు శిక్షలు సైతం విధించారు. ఈ ఏడాది మరింత విస్తృతంగా అధికారులు తనిఖీలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు 1239 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా రూ. 15,15,200 జరిమానాలు విధించింగా, ఆరుగురిని జైలుకు తరలించారు.

న్యాయస్థానాల కఠిన వైఖరి..: మద్యం తాగి వాహనాలు నడిపే విషయంలో న్యాయస్థానాలు సైతం కఠిన వైఖరిని ఆవలంభిస్తున్నాయి. మనిషి రక్తనమూనాల్లో 30 మిల్లీ గ్రాముల మద్యం మెతాదు నమోదయిందంటే చాలు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇంతకు మించి నమోదైన వారికి జరిమానాలతోపాటు జైలు శిక్షలు విధిస్తున్నారు. ఇప్పటి వరకు విధించిన శిక్షలో రెండు నుంచి పదిరోజుల వరకు మద్యం బాబులకు జైలు శిక్షలు విధించారు. దీంతోపాటు రూ. 2100 నుంచి రూ. 2,500 వరకు మద్యం మోతాదును బట్టి జరిమానా వేస్తున్నారు. అయితే కొందరు మొదటిసారి పొరపాటు జరిగిందని మరోమారు ఇలాంటి పొరపాటు చేయమని పైకోర్టులకు వెళ్లినా ఇదే శిక్షను అమలు చేస్తూ తీర్పులను వెలువరించారు. మొత్తంగా జిల్లాలోని న్యాయస్థానాలు సైతం డ్రంకెన్ డ్రైవ్ విషయంలో కఠిన వైఖరి ఆవలంబిస్తున్నాయి. వాహనదారుల్లో మార్పులు రాకపోతే మాత్రం జైలు జీవితాలు గడపాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. 30 ఎంజీ/100 ఎంఎల్: ట్రాఫిక్ తనిఖీల సమయంలో 30 ఎంజీ/100 ఎంఎల్‌నే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. తక్కువ వస్తే పోలీసు అధికారులు జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. బ్రీత్ ఆనలైజర్ వరీక్షలు నిర్వహించినప్పుడు 100 మిల్లీ లీటర్ల రక్తనమూనాల్లో 30మిల్లీ గ్రాముల మద్యం కంటే ఎక్కువగా ఉంటే కేసులు నమోదు చేస్తున్నారు. మద్యం తాగిన వెంటనే వాహనాలు తీసుకొని బయటికి వచ్చి పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతుండడంతో ఒక్కొక్కరికీ 40 నుంచి 210 శాతం వరకు బీఏసీ నమోదు అవుతున్నా పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. ఒక్క బీర్ తాగినా..: ఒక్క బీరులో సాధారణంగా 750 మిల్లీ గ్రాముల మద్యం ఉంటుంది. బీరు తాగి అదిరక్తంలో కలిసిపోతే బీఏసీ శాతం 40-50గా నమోదు అవుతుం ది. బీరు తాగిన గంటలోపు డ్రంకెన్ డ్రైవ్‌లో చిక్కితే బ్రీత్ ఎనలైజర్‌కు దొరికినట్టే ఒకవేళ తాగిన గంట తర్వాత డ్రంకన్ డ్రైవ్‌లో చిక్కితే బీఏసీ 30 శాతం వరకు ఉండే అవకాశం ఉంటుంది. అంటే ఒక్క బీరు తాగి బండి నడిపినా కేసు నమోదు కావడం తప్పనిసరనే విషయం వాహనాదారులు గుర్తించాలి. ఒక్క బీరు తాగితేనే ఈ పరిస్థితి ఉంది. కానీ ప్రస్తుతం యువత రెండు నుంచి ఆరు బీర్లు వరకు తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడుతున్న పరిస్థితి ఉంది. జిల్లాలో నిర్వహించే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఎక్కువగా చిక్కేది దిగువ మధ్య తరగతివారే. వీరిలో ఎక్కువ మంది చీప్ లిక్కర్ తీసుకుంటున్నారు. ఎక్కువ ధర గల మద్యం కంటే చీప్ లిక్కర్‌లో ఆల్కహాల్ శాతం అధికంగా ఉంటుంది. దీంతో శ్వాస పరీక్ష నిర్వహించినప్పుడు బీఏసీ శా తం కూడా ఎక్కువగా నమోదవుతోంది. మనిషి సామర్థ్యం కూడా..: కొంత మంది ఎక్కువ బీర్లు.. మద్యం తాగినా ఒక్కోసారి బ్రీతింగ్ ఎనలైజర్లకు చిక్కరు. మద్యం తాగిన అందరిలో మత్తు ఒకేలా ఉండదు. శారీరకం గా బలమైన వ్యక్తి రక్తనమూనాల్లో మద్యం శాతం తక్కువగా నమోదైతే బలహీనుడి నమూనాల్లో ఎక్కువ శాతం నమోదు అవుతుంది. మద్యం తాగిన మూడు గంటల తర్వాత పరిశీలన చేస్తే నిర్ణీత పరిమితి కంటే తక్కువకు చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..: డీ జానకి, ఎస్పీ, మహబూబ్‌నగర్ జిల్లావాహనదారులు ఎట్టిపరిస్థితుల్లో మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్య లు తీసుకుంటాం.. జైలుకు పంపిస్తాం. మద్యం తాగడం చట్టం ప్రకారం నే రం. ఇలా తాగి వాహనాలు నడప డం వలన చాలా వరకు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో కుటుంబాలు సైతం ఇబ్బందులు పడతాయి. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి న్యాయస్థానాలు జరిమానాలు విధించడంతోపాటు జైలు శిక్షలు విధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించేందు కు నిర్ణ యం తీసుకున్నాం.

# రైతాంగానికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి

## అమర్లపూడి రాము




కొత్తగూడెం అర్బన్, జూన్ 09 : రైతాంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీపై అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐయూకెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వానాకాలం సీజన్ ముందుగానే ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగ మంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించారన్నారు. కాగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరాకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తున్నట్లు, గతంలో మాదిరిగానే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులిపేసుకున్నదని, రాష్ట్రాల ప్రతిపాదనలను కనీసం పరిగణలోకి తీసుకోకుండా నామమాత్రపు రేట్లు ప్రకటించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిశోర్, బానోత్ ధర్మ, మాచర్ల సత్యం, ఈసం శంకర్, పందూరి వీరబాబు, నాగేశ్వరావు, బైరు వెంకన్న, నరేశ్, గాంధీ, గొగ్గేల వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

# మునుగోడులో మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి



మునుగోడు, జూన్ 09 : మాజీ ఎంపీ పాల్వాయి గోవర్దన్ రెడ్డి 8వ వర్ధంతిని మునుగోడులో బీఆర్ఎస్ నేతలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాధురితో కలిసి రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకట్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, అయితగోని విజయ్‌గౌడ్, ఈద శరత్ బాబు, యడవల్లి సురేశ్ కుమార్, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, జిట్టగోని మల్లేశ్, పద్మారావు, పందుల రసూల్ బాయి, కుమార్, సురిగి రవి, లింగస్వామి, వనం లింగయ్య, పందుల సురేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూళ్లు బాగు చేయండి..

అదిలాబాద్, జూన్ 9, : ర్కారు బడిలో భద్రత కరువుతుంది. ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాల భవనాలను నిర్మించిన ప్రభుత్వం ఏళ్ల తరబడి వాటి నిర్వహణను విస్మరించడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో పాత భవనాలు ఎప్పుడు కూలుతాయో నన్న భయం విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తోంది. పేరుకి ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ అందులో పిల్లలు చదువుకోవడానికి నిర్మించిన భవనాలు గోడలకు రంగులు వెలిసిపోవడం పగుళ్లు తీరడం స్లాబుపై రంధ్రా లు పడి వర్షాలు కురిస్తే క్లాస్ రూముల్లో కురిసే బడులు సైతం ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 723 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 300 పైగా ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించినవేనని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కుబీర్ మండలంలోని అంతర్నీ గ్రామం లో శుక్రవారం ప్రాథమిక పాఠశాల పాత భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ భవనం 30 ఏళ్ల క్రింద నిర్మించగా వర్షాలకు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరు కోవడం గోడలకు రంధ్రాలు ఏర్పాటుతో ఇటీవల కురిసిన వర్షాలకు తడి ఎక్కువై ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ పిల్లలు ఉపాధ్యాయులు లేక పెను ప్రమాదం తప్పింది. సాయికుమార్ ప్రసాద్ ఇద్దరు పిల్లలు పాత భవనం వరండాలో ఆడుకోవడం వల్ల ఆ ప్రాంతంలో స్లాబు కూలక లోపలి భాగం కూలగా వరండాలోని స్లాబు పెచ్చులు పిల్లలపై పడడంతో ఇద్దరికీ గాయాలైన సంగతి తెలిసింది. నిర్మల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరుకోగా వర్షం కురిస్తే క్లాస్ రూమ్‌లో నీరు వస్తుందని స్లాబు పెచ్చులు కూలిపోతున్నాయని విద్యార్థులు తెలిపారు. కుబీర్ గొల్లమోడా దిల్వార్పూర్ లక్ష్మణ్ చందా సారంగాపూర్ బాసర ముథో ల్ తానూర్ కుంటాల తదితర మండలాల్లో కూడా వివిధ పాఠశాలలో పాఠశాల పురాతన భవనాలు శిథిలావస్థకు చేరుకొని ఎప్పు డు కూలుతాయో.. అన్న భయం నెలకొంది. వానకా లం ప్రారంభకోడదు భారీగా వర్షాలు కురిస్తే భవనాల భద్రత దృశ్య పిల్లలను మరో గదిలోకి షిఫ్ట్ చేయడం లేదా పాఠశాలకు సెల వు ప్రకటించే పాఠశాలను కూడా జిల్లాలో ఉన్నట్టు విద్యావంతులు తెలిపారు. జిల్లాలో మన ఊరు మనబడి అమ్మ పాఠశాల కింద కొన్ని బడులను మెరుగుపరిచినప్పటికీ కొన్ని బడులు ఇప్పటికీ పాత భవనంలోనే క్లాసుల నిర్వహణ చేపడుతున్నారు. కొన్ని పాఠశాలలో పాత భవనాలకు రంధ్రాలు పగుళ్లు ఏర్పడి పాములు తేళ్లు పాఠశాలలో కనిపిస్తున్నాయి. మరుగుదొడ్లు మూత్రశాల లు ఉన్న నిర్మాణ లేక దుర్గంధం వెదజల్లుతోంది. పాఠశాలలో ప్రహరీ కూడా లేకపో వడంతో రక్షణ కరువు అవుతుంది. పాఠశాలలో అటెండర్లు కొన్ని పాఠశాలలో ఉన్న దినసరి అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం తొలగించింది. పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి క్రిమి కిటకాలు చేరుతున్నాయి. కిటికీలు తలుపులు ధ్వంసం పాఠశాల రికార్డులకు భద్రత లేని పాఠశాలలో కూడా ఉన్నాయని విద్యావంతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో 90 శాతం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల పిల్లలే కావడంతో అనుకోని ప్రమాదం జరిగి ఏదైనా ఘటన జరిగితే ఆ కుటుంబాల పరిస్థితి ఏం కావాలని విద్యావేత్తలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వెంటనే కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రెం డు రోజుల క్రితం కుబీర్ మండలంలోని అం తర్నీ పాఠశాల స్లాబు భవనం కుప్పకూలడం ఇద్దరు పిల్లలు గాయాలతో బయటపడ్డారు. తరగతులు నిర్వహిస్తున్నప్పుడు ఆ భవనం కూలితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్గా తీసుకొని అంతర్నీ పాఠశాల భవనాన్ని పూర్తిగా జెసిబిల సాయంతో కూల్చివేశారు. అదేవిధంగా జిల్లాలోని 19 మండలాల్లో నిర్మల్ భైంసా ఖానాపూర్ పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకుని తరగతి గదులు నిర్వ హిస్తున్న పాఠశాల వివరాలను 24 గంటల్లోనే నివేదిక రూపంలో అందించాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ఆయా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు తమ పాఠశాలలో ఉన్న శిథిలావస్థ భవనాల వివరాలు ఫోటోలతో సహా విద్యాశాఖ ఆధ్వర్యంలో నివేదికను అందించారు. జూన్ 12 నుంచి ప్రభుత్వ పాఠశాలలు తిరిగి తెచ్చుకోవడం వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో ఈ సీజన్లో పాత భవనాలు కూలిస్తే తరగతులు నిర్వాణకు ఇబ్బందులు ఏర్పడతాయని కొందరు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. అసలే ఆర కోరని వసతుల మధ్య విద్యావ్యవస్థను అమలు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యా యులకు కొత్త చిక్కులతో వారు మరింత ఇబ్బంది గురిఅయ్యే అవకాశముంది. శిథిల భవనాలను కూల్చివేస్తాం: - కలెక్టర్ అభిలాష అభినవ్‌నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను కూల్చివేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వానాకాలం సీజన్ రావడంతో విద్యార్థుల భద్రత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఏఈలు పాత భవనాలను పరిశీలించి ఏఏ భవనా లు కూల్చివేతకు అనుకూలమైన నివేదిక అంటిన వెంటనే వాటిని కూల్చివేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. కూల్చివేసిన భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు సమకూర్చిన వెంటనే భవనా లు నిర్మిస్తాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

## గుండగోని సతీశ్‌గౌడ్



గుర్రంపోడ్, జూన్ 09 : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెక్రటరీ గుండగోని సతీశ్ గౌడ్ అన్నారు. ర్రాష్ట పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం గ్రురంపోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి. మంజులకు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ గౌడ్ మాట్లాడుతూ.. గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు. డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి, గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారించకపోతే సమస్త పంచాయతీ కార్యదర్శిలు కూడా సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సీహెచ్. నాగరాజు, ఎన్. సైదులు, ఎన్. జగదీశ్, పి. ప్రశాంత్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ అభివృద్ధే మా లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



బండ్లగూడ, జూన్ 9: రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తమ లక్షమని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో రూ. 5.81 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులు, సన్ సిటీ బాలాజీ పాపాలల్ స్వీట్ హౌస్ వద్ద నిర్మాణ పనులు, తిరుమల హిల్స్, శ్రీనివాస నగర్, ఇంద్రారెడ్డి కాలనీలో, విఘ్నేశ్వరా కాలనీ, కేకే నగర్ ఫేస్-2, వెంకటేశ్వర కాలనీ, శివసాయి నగర్, విష్ణుప్రియ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, రోడ్డు వెడల్పు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామన్నారు.

# యువకుడు అనుమానాస్పద మృతి

తిరుపతి: తిరుపతి రూరల్, శ్రీనివాసపురంలో యువకుడు అనుమానస్పద స్థితి లో మృతి చెందాడు మృతుడు ఉప్పల మాలపల్లి లో నివాసముంటున్న సాయి (26)గా పోలీసులు గుర్తించారు. స్నేహితులతో కలిసి మద్యం సేవించి అర్ధరాత్రి ఫోన్లో గట్టిగా మాట్లాడిన వైనం. ఫ్రెండ్స్ ప్రశ్నించగా పర్సనల్ విషయం అంటూ మాట దాటవేసాడు. సోమవారం ఉదయం ఇంటి పక్క సందులో గాయాలతో పడి ఉన్న వ్యక్తిని గమనించిన స్థానికులు మృతుడి ఫ్రెండ్స్ కు సమాచారం అందించారు. మృతుడు పుత్తూరు కు చెందిన భార్గవి తో వివాహం చేసుకొని ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మద్యం మత్తులో ప్రమాదం జరిగిందా...? ఆత్మహత్య చేసుకున్నాడా..? మృతుడి మరణం వెనుక మరేమైనా కారణాలు ఉన్నాయా ...? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

# పిల్లల్లోనూ బ్రెయిన్ ట్యూమర్



**కేసుల పెరుగుదలను గుర్తించిన వైద్యులు**

**ముందస్తు సంకేతాలను గుర్తించి చికిత్స చేయిస్తే సత్ఫలితాలు**

న్యూఢిల్లీ: మెదడులో కణుతులు (బ్రెయిన్ ట్యూమర్) వృద్ధులకే వస్తాయనే భావన ఉంది. కానీ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా బాలలు, 20-30 ఏండ్ల యువతలోనూ బ్రెయిన్ ట్యూమర్ల కేసులు పెరుగుతున్నట్లు వైద్యులు తెలిపారు. వీరిలో అత్యధికులకు రోగ నిర్ధరణ చాలా ఆలస్యంగా జరుగుతున్నదని వెల్లడించారు. ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడం, సకాలంలో చికిత్స చేయించుకోవడం, తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తుండటం తప్పనిసరి అని వివరించారు. నేషనల్ బ్రెయిన్ ట్యూమర్ సొసైటీ వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం బ్రెయిన్ ట్యూమర్స్ కేసుల్లో 5.7 శాతం మేరకు 0-19 ఏండ్ల మధ్య వయస్కులకు వస్తున్నాయి. ఇవి హానికరం కానట్లుగా ఉంటాయని, అయితే సకాలంలో చికిత్స చేయించడం ముఖ్యమని డాక్టర్ అనురాగ్ సక్సేనా చెప్పారు.

ఎలా గుర్తించాలి?: శిశువులకు ఈ వ్యాధి సోకితే, వారి పుర్రె ఎదుగుదల అసాధారణంగా ఉంటుంది. బాలలకు బ్రెయిన్ ట్యూమర్ వస్తే అతిగా ఏడవడం, స్పందించకపోవడం, కంటి చూపు సమస్యలు కనిపిస్తాయి. టీనేజర్లలో అయితే అలసట, తలనొప్పి, తల తిప్పడం, కండ్లు తిరగడం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఉదయం పూట వాంతులు అవడం, తలనొప్పితోపాటు వాంతులు రావడం, చూడటం, వినటం, మాట్లాడటంలో సమస్యలుబీ నడవటం ఇబ్బంది కరంగా ఉండటం, మానసిక స్థితిలో ఆకస్మిక మార్పులు, మెదడులో మెరుపులు మెరిసినట్లు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఎలాంటి పరీక్షలు చేయించాలి?: ఎంఆర్ఐ లేదా సీటీ స్కాన్స్ చేయిస్తే బ్రెయిన్ ట్యూమర్లను గుర్తించవచ్చు.

హానికరం కాని ట్యూమర్లను శస్త్ర చికిత్స ద్వారా పూర్తిగా తొలగించవచ్చు. దీర్ఘకాలిక నష్టాన్ని నివారించాలంటే, ముందుగానే ఈ లక్షణాలను గుర్తించి, చికిత్స చేయించాలి.

# పాఠశాల విద్యార్థులకు సైనిక శిక్షణ



**- మహారాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద నిర్ణయం**

**- సంఘ్ పరివార్ ప్రభావంతోనే మార్పులు!**

**- గుడ్డి విధేయత కోసమేనా? : ప్రశ్నిస్తున్న మేధావులు**

ముంబయి : భారతదేశంలో అత్యంత ధనిక రాష్ట్రమైన మహారాష్ట్ర పాఠశాల విద్యలో కొత్త పథకాన్ని ప్రకటించింది. 1వ తరగతి నుండి విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దేశభక్తి, క్రమశిక్షణ, శారీరక దఢత్వాలను చిన్న వయసు నుండే విద్యార్థుల్లో పెంపొందిస్తామని, ఈ శిక్షణ కోసం 2.5 లక్షల మంది మాజీ సైనికులను నియమిస్తామని, దీనిని దశలవారీగా అమలు చేస్తామని ప్రకటించింది. చిన్న వయసు పిల్లలకు సైనిక శిక్షణ అందించడం అనేది మానసిక, మేధో వికాసానికి హానికరం. బాల్యంలో విద్య ఆలోచనా సామర్థ్యం, సజనాత్మకత, ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించాలి. అలా కాకుండా గుర్తింపు, గుడ్డి విధేయత నేర్పించకూడదు. ఈ సైనిక శిక్షణ వారి మనసులో 'ఎవరో తెలియని శత్రువు' గురించి అనవసర భయాన్ని కలిగించవచ్చు. ఇది వారి సున్నితమైన మనసును దెబ్బతీసి, మానసిక సమస్యలకు దారితీస్తుంది. మహారాష్ట్ర విద్యారంగంలో అనేక సమస్యలన్నాయి. వాటన్నింటినీ పక్కన పెట్టి మరీ ఫడ్నవీస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకురావడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం: మహారాష్ట్రలోని పాఠశాలలను మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల కొరత వేదిస్తుంది. సవాళ్ల ను అదిగమించడంలో విధానపరమైన అనేక లోపాలున్నాయి. దీనివల్ల విద్యార్థుల మార్కులు తగ్గడం, తరగతి గదులు తగ్గిపోవడం, కనీస సౌకర్యాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తక్కువగా ఉన్న వనరులను, సమయాన్ని ఈ శిక్షణ కోసం ఉపయోగించడం వల్ల సంక్షోభానికి దారితీస్తుందని విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ స్కూళ్ల మూసివేత:ఎఎస్ఆర్ఈ నివేదిక ప్రకారం మహారాష్ట్రలో విద్యారంగ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు ప్రాథమిక లెక్కలు చేయలేక పోతున్నారు. చిన్న పదాలు చదవడంలో ఇబ్బంది పడుతున్నారు. గత దశాబ్ద కాలం నుండి వనరుల కొరత, కార్పొరేట్ అనుకూల సంస్కరణల కారణంగా వేల సంఖ్యలో ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయి. అనేకమంది పిల్లలు విద్య నుండి దూరమయ్యారని నివేదికలో పేర్కొంది. బిజెపి ప్రభుత్వం విద్యను దీర్ఘకాలిక దష్టితో చూడ్డం లేదనే విమర్శలున్నాయి. రాష్ట్ర సొంత పాఠ్యాంశాలు, పుస్తకాలను వదిలేసి సిబిఎస్ఇ పాఠ్యాంశాలను హడావిడిగా ప్రవేశపెట్టింది. ఇది 2.1 కోట్ల విద్యార్థులు, 6.8 లక్షల ఉపాధ్యాయులు, 1.11 లక్షల స్కూళ్లపై ప్రభావం పడింది. ఈ సమయంలో సైనిక శిక్షణకు ప్రాధాన్యతనివ్వడం నిజమైన విద్యావసరాలను నిర్లక్ష్యం చేయడమే.ప్రజాస్వామ్య విలువలకు ముప్పు: ఈ పథకం గురించి విస్తత చర్చ జరగలేదు. ప్రభుత్వం మేధావులతో, విద్యావేత్తలతో, మానసిక నిపుణులతో సంప్రదించ లేదు. ప్రశ్నలను ఆహ్వానించలేదు. బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వేగంగా అమలు చేయాలనుకుంటుంది. ఈ పథకం ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) గతంలో ప్రతిపాదించిన సైనిక్ స్కూల్ మోడల్‌కు ఆధారంగా ఉంది. కీలకమైన విద్యారంగంలో ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తాయి. సంఘ్ పరివార్ ప్రభావం: రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ నివేదిక ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం 67% సైనిక్ స్కూళ్ళను సంఘ్ పరివార్, బిజెపి నాయకులు, వారి మిత్రులకు అప్పగించింది. విద్యను "హిందూ రాష్ట్ర" ఆదర్శాల ప్రకారం మార్చడం ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఇది సమాజంలో సైనికీకరణను పెంచే ప్రమాదాన్ని సూచిస్తుంది. ఈ పథకం విద్యా వ్యవస్థలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇది పిల్లల సజనాత్మకత, స్వేచ్ఛను హరించడంతో పాటు "దేశభక్తి" పేరుతో పిల్లలను సైనికీకరిస్తుంది. థామస్ ఎడిసన్ చెప్పినట్లుగా "విద్య ప్రధాన లక్ష్యం ప్రజలు ఎలా ఆలోచించాలో నేర్పడం" కానీ సైనిక విద్య "గుర్తింపు, విధేయత" లను నేర్పిస్తుంది. ఈ నిర్ణయంపై విస్తృత పరిశోధన, బహిరంగ చర్చ అవసరమనేది విశ్లేషకుల భావన.

# స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్లకు లైన్ క్లియర్

అదిలాబాద్, జూన్ 9,: తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్కూల్స్ కోసం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.విద్యార్థులను చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి.. క్రీడలలో శిక్షణ అందించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా పాఠశాలలను నిర్వహిస్తోంది. అయితే ఇందులో అడ్మిషన్ కోసం చాలా మంది వెయిట్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు టైమ్ వచ్చింది. తెలంగాణ క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ షురూ అయింది. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఎంపిక ప్రక్రియ జరగనుంది.సీట్ల వివరాలు: హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల కోసం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. హకీంపేట్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు. కరీంనగర్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు, ఆదిలాబాద్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు ఉన్నాయి. అంటే మె?త్తం 120 సీట్లలో 60 బాలురకు, 60 బాలికలకు అన్నమాట.ఎంపిక ప్రక్రియ మూడు విధానాల్లో జరుగుతుందని గుర్తుంచుకోవాలి. 16-06-2025 నుంచి 19-06-2025 మధ్య మండల స్థాయి ఎంపిక జరుగుతుంది. 23-06-2025 నుంచి 26-06-2025 మధ్య జిల్లా స్థాయి సెలక్షన్ ఉంటుంది. 01-07-2025 నుంచి 05-07-2025 వరకు రాష్ట్ర స్థాయి ఎంపిక చేస్తారు. ఇందులో ఎంపికైన వారి మెరిట్ ఆధారంగా తీసుకుంటారు.ఫిజకల్ పరీక్షలు(27 మార్కులు)30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బాడీ జంప్, 800 మీటర్ల రన్, 6లీ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు. ఈ పరీక్షలు చేస్తారు. ఇందులో ప్రతీదానికి 3 మార్కులు ఉంటాయి. మె?త్తం కలిపితే 27 మార్కులు అవుతాయి.మెడికల్ పరీక్షలు : వయసు ధృవీకరణ, పోస్టర్, బోన్ అబ్ నార్మలిటీస్ పరీక్షలు చేస్తారు.పుట్టిన తేదీలు : 01-09-2016 నుంచి 31-08-2017 మధ్య జన్మించి ఉండాలి. అంటే 8 నుంచి 9 సంవత్సరాల వయసు.ముఖ్యమైన వివరాలు: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మొదలైంది. విద్యార్థులు లిలిలి.బిణబబ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తినిలో వివరాలు నమోదు చేసుకోవచ్చు. పరీక్షలు నిర్వహించే ప్రదేశం, తేదీలు, ఇతర వివరాలకు సంబంధిత జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారిని సంప్రదించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# ఆ సేవలు బంద్...

విజయవాడ, జూన్ 9,: ఏపీ సచివాలయాల్లో సేవలు బంద్.. కారణం అదే! ఏపీ ప్రభుత్వం ప్రజలకు కీలక సమాచారం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయడం హాట్ టాపిక్ గా మారింది. జూన్ 10 మంగళవారం రాత్రి వరకు సేవలను నిలిపివేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. అయితే సాంకేతిక అంశాలతోనే ఈ సేవలకు అంతరాయం కలుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే దీనిపై పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు ప్రచారం చేస్తున్నారు. సేవలు నిలిచిపోతాయని ముందుగానే ప్రజలకు సూచించారు. అయితే ఇది ఒక హాట్ టాపిక్ అవుతోంది. ప్రస్తుతం రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ సాగుతోంది. ఇంకోవైపు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు ధృవపత్రాలు అవసరం అవుతాయి. ఇటువంటి సమయంలో ఆన్లైన్ సేవలు నిలిపివేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ సేవా పోర్టల్ ను మైక్రోసాఫ్ట్ క్లౌడ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ డేటా సెంటర్కు మై గ్రేట్ అవుతోంది. ఈ డేటా మార్పిడి ప్రక్రియ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు, మీసేవ కేంద్రాల్లో కొన్ని ముఖ్యమైన ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చు అని అధికారులు ముందుగానే వెల్లడించారు. ముఖ్యంగా తాత్కాలికంగా నిలిచే ముఖ్యమైన సేవలపై స్పష్టతనిచ్చారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీకరణ పత్రం, భూమి మ్యూటేషన్లు, ఇళ్ల స్థలాల దరఖాస్తులు, వృద్ధాప్య ధ్రువీకరణ పత్రం, వివాహ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు సంబంధిత సేవలు, రెవెన్యూ సేవలు, వాటర్ ట్యాక్స్, ప్రాపర్టీ టాక్స్ పేమెంట్లు, పట్టణ పరిపాలన శాఖ సేవలు, మత్స్య శాఖ సేవలు నిలిపి వేస్తున్నట్లు చెప్పింది. అయితే ఈ ధ్రువీకరణ పత్రాల కోసం సచివాలయాలకు వెళ్తున్న వారికి నిరాశ ఎదురవుతోంది.అయితే ఇది తప్పకుండా చేయాల్సిన మార్పు అని? మంగళవారం రాత్రి నుంచి యధాతథంగా సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ ఆన్లైన్ మార్పుల ప్రభావం అన్ని ప్రభుత్వ సేవలపై ఉండదని కూడా అధికారులు చెబుతున్నారు. ఆధార్ అప్డేట్స్ బ్యాంకు సేవలు, పలు కేంద్ర ప్రభుత్వం స్కీములు, నాన్ రెవెన్యూ ఆధారిత సేవలు వంటి కొన్ని సేవలు మీ సేవ కేంద్రాల్లో యధావిధిగా అందుబాటులోకి ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర పనుల కోసం ముందుగానే అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లేదా అప్లికేషన్లు చేసుకోవాలని సూచిస్తున్నారు. అంతరాయం ముగిసిన వెంటనే సేవలు మళ్లీ పూర్వస్థితికి తీసుకొస్తామని చెప్పుకొస్తున్నారు. మొత్తానికి అయితే సచివాలయాల సేవలకు అంతరాయం కలుగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట



రామగుండం:పాలకుర్తి మండలంలోని ఈసాలతకళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి, మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు. అలాగే శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ "అంబేద్కర్ గారి విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి మరియు యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసాలతకళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## డా: వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి: .సి.ఎఫ్ హర్షం



వనపర్తి :డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి ఘనంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి డాక్టర్ వాకిడి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లను కేటాయించాలని అదే పద్ధతిలో మిగతా రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించి బీసీల పట్ల నిజాయితీలు నిరూపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌ సోనియా గాంధీ రాహుల్ గాంధీలకు మరియు గౌ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు . మిగతా పార్టీలు కూడా అదే విధంగా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు . వెంటనే బీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, ఏర్పుల తిరుపతి యాదవ్ , పి తిరుపతయ్య యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్‌బాబు , జిల్లా కార్యదర్శి బొల్లెద్దుల కృష్ణయ్య రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్ ,ఃఅఈ పెబ్బేరు మండల ప్రధాన కార్యదర్శి బోయ శివకుమార్ నాయుడు, ఃఅఈ కార్మిక విభాగం వనపర్తి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం , పెద్దిరాజు , ధన్వాడ వెంకటేష్ ముదిరాజ్ , రొయ్యల శివన్న , జానంపేట బాలయ్య , బోలె మోని అంజి తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్‌గా వెంకట శివుడు యాదవ్

అమరావతి: అనంతపురంకు చెందిన టీడీపీ నాయకుడు వెంకట శివుడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్‌గా నియమితులై సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి కార్యాలయంలో జరిగింది. పదవి స్వీకరణ అనంతరం ఆయన కార్మిక శాఖ సెక్రటరీ మరియు కమిషనర్ ఎం.వి. శేషగిరి బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట శివుడు మాట్లాడుతూ... కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తానని, 1987లో రూపొందిన కార్మిక సంక్షేమ నిధి చట్టం ప్రకారం పరిధిలోకి వచ్చే కార్మికుల సంక్షేమం కోసం తనవంతు సేవలందిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి లభించడం వెనుక తెలుగుదేశం పార్టీ నేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. తెలుగుదేశం మరోసారి బీసీల పార్టీ అని ఈ నియామకం స్పష్టంగా చాటిందని వ్యాఖ్యానించారు. పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని, జీవితాంతం పార్టీకి అండగా ఉంటానని ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడంపై పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ కమిషనర్ ఎ. గణేషన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ అహమ్మద్ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కనిపించని శక్తి దేవుడు !

తిరుమల,జూన్9: దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి- ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు.దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది.విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమాత్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మంటుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి- భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ రూపంలో వేధిస్తున్నా మనిషి భయపడడు!

## ఆడుతు.. పాడుతు పని చేస్తుంటే!

**స్వీడన్ కార్పొరేట్ సంస్కృతిలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై ప్రశంసలు**

**ఆకర్షిస్తున్న భారత సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీడియో**



న్యూఢిల్లీ, జూన్ 9: పని-వ్యక్తిగత జీవితం సమతుల్యత అనేది ఒక సాధారణ పదంలా అన్పించవచ్చు. కానీ యూరప్‌లో దానిని జీవన వేదంలా భావించడమే కాక, దానిని ఆచరణలో అమలు చేసి చూపిస్తారని ఒక భారత సాఫ్ట్‌వేర్ డెవలపర్ అభిప్రాయపడ్డారు. స్వీడన్‌లో పనిచేస్తున్న అశుతోష్ సమల్ ఇన్‌స్టాలో దీని గురించి పోస్ట్ చేసిన వీడియో నెటిజన్లను ఆకర్షిస్తున్నది. ముఖ్యంగా ఆడుతు పాడుతు పనిచేసే విధానాన్ని తన వీడియోలో పేర్కొన్నారు. స్వీడన్‌లో సాధారణంగా ఉద్యోగులు పనిని ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తారని, కొన్ని కార్యాలయాల్లో పని ప్రారంభానికి ముందు ఉచితంగా అల్పాహారం కూడా అందజేస్తారని తెలిపారు. పని ప్రదేశాలలో ఎలాంటి డెస్కుల కేటాయింపు ఉండదని, సీఈవో సహా ప్రతి ఒక్కరినీ వారికి ఇష్టమైన ప్రదేశంలో కూర్చోబెడతారని, అధికార క్రమాన్ని తొలగిస్తారని, అందరూ ఒకటే స్థాయి అని, ప్రమోషన్ల కోసం పోటీ పడక్కర్లేదని, సీఈవో కూడా కొన్ని సార్లు ఉద్యోగుల పక్కనే కూర్చుని పని చేస్తుంటారని సమల్ పేర్కొన్నారు. పని సమయంలో విరామాలు తీసుకోవడాన్ని ప్రోత్సహిస్తారని, నచ్చిన ఆటలు ఆడుకోవచ్చునని, కాఫీ తాగుతూ ఆస్వాదించవచ్చునని, వేసవి కాలంలో కొన్ని కార్యాలయాల్లో పని గంటలను 8 నుంచి ఏడు గంటలకు కుదిస్తారని తెలిపారు.



# హనీమూన్ ట్రిప్ ఓ కుట్ర.. కోడలే హంతకురాలు..

## రాజా రఘువంశీ తల్లి సంచలన ఆరోపణలు

- హనీమూన్‌లో భర్త దారుణ హత్య, భార్యపైనే అనుమానాలు
- కుటుంబానికి తెలియకుండా మేఘాలయ ట్రిప్ ప్లాన్ చేసిన కోడలు
- కొడుకును కోడలే కిరాయి హంతకులతో చంపించిందని తల్లి ఆవేదన
- ఆరోపణలు రుజువైతే కోడలికి మరణశిక్ష విధించాలని డిమాండ్
- ట్రిప్‌కు వెళ్లడం ఇష్టం లేకున్నా బలవంతపెట్టిందని తల్లి ఆరోపణ

ఢిల్లీ,: హనీమూన్ కోసం ఇండోర్ నుంచి మేఘాలయ వెళ్లి అక్కడ హత్యకు గురైన రాజా రఘువంశీ కేసులో ఆయన తల్లి ఉమా రఘువంశీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ హత్య వెనుక తన కోడలు సోనమ్ హస్తం ఉందని, ఆమె కిరాయి హంతకులతో తన కుమారుడిని చంపించిందని ఆరోపించారు. ఒకవేళ తన కోడలు దోషిగా తేలితే, ఆమెకు మరణశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల వివాహం చేసుకున్న రాజా రఘువంశీ, తన భార్య సోనమ్‌తో కలిసి హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లారు. అక్కడే రాజా అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రాజా తల్లి ఉమా రఘువంశీ, ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ తన కోడలు సోనమ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుమారుడికి అసలు ఆ ట్రిప్‌కు వెళ్లడం ఇష్టం లేదని, సోనమ్ తమ కుటుంబ సభ్యులకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండానే ఏకపక్షంగా ఫ్లైట్ టికెట్లు బుక్ చేసిందని ఆమె తెలిపారు. "వాడికి (రాజాకు) ఆ ట్రిప్‌కు వెళ్లాలని లేదు. మా కుటుంబానికి చెప్పకుండానే సోనమ్ ఫ్లైట్ టికెట్లు బుక్ చేసింది. ఒకవేళ ఆమె ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటే, ఆమెకు కచ్చితంగా మరణశిక్ష విధించాలి" అని ఉమా రఘువంశీ డిమాండ్ చేశారు. తన కుమారుడిని సోనమ్ బలవంతంగానే మేఘాలయకు తీసుకెళ్లిందని, అక్కడ పక్కా ప్రణాళికతో హత్య చేయించిందని ఆమె ఆరోపించారు. ఈ ఆరోపణలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు ఈ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచేందుకే బడి బాట

## – సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ప్రతినిధి, జూన్ 09: ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకే ప్రభుత్వం బడి బాట కార్యక్రమం నిర్వహిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం పుట్టపాక ప్రాథమిక పాఠశాల అద్వర్యంలో సోమవారం గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవహగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ పిల్లల తల్లి తండ్రుల్లో చైతన్య%శీ% తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ,'బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికే ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ, తదితర వాటిని ఉచితంగా అందిస్తుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు విద్యాపరంగా కృషి చేస్తున్న ఆయన ఆశయాలకనుగుణ%శీ%గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, కావున పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డు రాగా దాన్ని కొత్త శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, పంచాయతి కార్యదర్శి సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సిఏలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు...!

- ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి





ఖమ్మం:09 జూన్ : ఏదులాపురం మున్సిపాలిటీ: ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, జూన్, 09 : విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టి మేటీరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు. కొత్తగూడెం 6వ బెటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ, ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్: జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు. వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రజావాణికి 304 దరఖాస్తులు: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# భూములిచ్చిన రైతులకు నీళ్లివ్వరా? : అనుదీప్



చుంచుపల్లి, జూన్ 09 : భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి సీతారామ ప్రాజెక్ట్‌కు ఇక్కడి రైతులు భూములిస్తే వారికి నీళ్లందివ్వకుండా వేరే ప్రాంతాలకు తరలించుకుపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు సంకుబాపున అనుదీప్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి ఆధ్వర్యంలో సోమవారం చంచుపల్లి తాసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనుదీప్ మాట్లాడుతూ.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందని తెలిపారు. భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి ఇక్కడి రైతులు భూములు ఇచ్చారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తొగరు రాజశేఖర్, పవన్ నాయక్ ప్రతాప్, రాజేశ్, బొమ్మిడి శ్రీకాంత్, ముత్యాల రాజేశ్, సదా మోహన్, మూడు జయరాం, మందుల జయరాజ్, తేలిక శివ, కనుకుంట్ల రవి, దీపక్, కన్ని, ఓం ప్రకాశ్, గుమ్మడి సాగర్, మాజీ సర్పంచ్ పవన, రవితేజ, జాహిద్, హైమద్, షోయబ్, నగేశ్, మనోహర్, శేఖర్, నవీన్, రమేశ్ పాల్గొన్నారు.

# డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో డిప్యూటీ మేయర్ ఆకస్మిక తనిఖీలు



ఉస్మానియా యూనివర్సిటీ: హైదరాబాద్ తార్నాక చౌరస్తాలోని డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కుళ్లిపోయిన చికెన్‌తో బిర్యానీ వండుతున్నారన్న ఫిర్యాదులపై స్పందించిన ఆమె.. రెస్టారెంట్‌లో సోదాలు చేశారు. తనిఖీల సందర్భంగా కుళ్లిన, నాణ్యతలేని ఆహారపదార్థాలను రెస్టారెంట్‌లో గుర్తించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానిపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్. రెస్టారెంట్‌లో స్వాధీనం చేసుకున్న ఆహార పదార్థాలకు పరీక్షలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆహార నాణ్యత పాటించని అన్ని హెూటల్స్, రెస్టారెంట్స్‌పై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నగర ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడటంలో కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. హెూటల్స్, రెస్టారెంట్ల యజమానులు తగిన నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలోని అన్ని రెస్టారెంట్లు, హెూటల్స్, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చర్యలు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో కీలకమని అభిప్రాయపడ్డారు.

# స్కూల్ బిల్లులు చెల్లించండి

వికారాబాద్: పరిగి నియోజకవర్గంలో నిర్మించిన మన ఉరు మన బడి స్కూల్ బిల్లులు చెల్లించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్కి ఆయా స్కూల్ చేర్మన్లు వినతి పత్రం అందజేసారు. మన ఊరు మన బడి స్కూల్ ల నిర్మాణం పూర్తాయి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మాకు బిల్లులు రాలేదని ప్రభుత్వం దయతలచి మా బిల్లులు చ్చెల్లించాలని లేదంటే ఆత్మహత్యే మాకు శరణ్యమని తెలిపారు. స్కూల్ చేర్మన్ల ఏర్పాటు పార్టీలకు అతీతంగా జరిగిందని కక్షపూరిత చర్యలకు పోకుండా సీఎం రేవంత్ మా బాధలను అర్థం చేసుకొని బిల్లులు చెల్లించాలని లేదంటే స్కూల్స్ 12న ప్రారంభమయ్యే రోజు బిల్లులు రాని స్కూల్స్ కి తాలలు వేసుకుంటామని హెచ్చరించారు.

# సినిమా



## విడుదలకు సమాయత్తమవుతున్న సర్దార్ 2




తమిళ అగ్ర హీరో కార్తీ కథానాయకుడిగా వచ్చిన 'సర్దార్' చిత్రం తెలుగులో కూడా మంచి విజయం సాధించిన విషయం విదితమే. ఆ సినిమాకు కొనసాగింపుగా రూపొందుతున్న 'సర్దార్ 2' చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా టీం అందరూ కలిసి సెట్‌లో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలని మేకర్స్ విడుదల చేశారు. ప్రీక్వెల్‌ని మించేలా ఈ సీక్వెల్ ఉంటుందని, 'సర్దార్'గా మరోసారి కార్తీ నట విశ్వరూపాన్ని ప్రేక్షకులు చూస్తారని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్.జె.సూర్య ఓ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్నారు. ప్రీక్వెల్‌ని తెరకెక్కించిన పిఎస్ మిత్రన్ ఈ సీక్వెల్‌కి కూడా దర్శకుడు. ఈ చిత్రానికి కెమెరా: జార్జ్ సి.విలియమ్స్, సంగీతం: యువన్ శంకర్ రాజా, నిర్మాత: ఎస్.లక్ష్మణ్ కుమార్.

## ఎల్లమ్మ జాతరకు రంగం సిద్ధం



షూటింగ్ ఇంకా మొదలుకాలేదు. నటీనటులెవరో పూర్తిగా ఖరారు కాలేదు. హీరో నితిన్ అంటున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ ఖారారైందంటున్నారు. అధికారికంగా మాత్రం ఇప్పటివరకూ ఏ ప్రకటనా రాలేదు. కానీ.. 'ఎల్లమ్మ' సినిమాపై అంచనాలు మాత్రం ఆకాశంలో ఉన్నాయి. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ సినిమా షూటింగ్ త్వరలో మొదలు కానుంది. నిర్మాత దిల్‌రాజు 'బలగం' సినిమాకోసం వేణుకు లిమిటెడ్ బడ్జెట్ మాత్రమే ప్రొవైడ్ చేశారు. కానీ 'ఎల్లమ్మ'కు మాత్రం అన్ లిమిటెడ్ బడ్జెట్ అంటున్నారట. ఆ కథను దిల్ రాజు అంత నమ్మారన్నమాట. రంగస్థల కళాకారుల నేపథ్యంలో ఓ గ్రామదేవత చుట్టూ ఈ కథ నడుస్తుందని సమాచారం. దర్శకుడు బలగం వేణు.. ఈ సినిమా విషయంలో పగడ్బందీగా వ్యవహరిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. తన కథ, కథనాలు ఏ మాత్రం బయటకు పొక్కకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారట బలగం వేణు. షూటింగ్ మొదలయ్యాక లొకేషన్‌లో సెల్ ఫోన్లు కూడా ఉండటానికి వీల్లేదని తన టీమ్‌కు హుకుం జారీ చేశారట. స్క్రిప్ట్ విషయంలో వేణు చాలా సంతృప్తితో ఉన్నారని, త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టబోతున్నారని సమాచారం. ఇదిలావుంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో హీరో నితిన్ 'ఎల్లమ్మ' గురించి మాట్లాడారు ' ఎంత ఎఫర్ట్ పెడితే అంత పేరు తెచ్చిపెట్టే కథ 'ఎల్లమ్మ'. ఇందులో హీరోగానో, స్టార్‌గానో కాక ఒక నటుడిగా పనిచేస్తున్నా.' అని చెప్పారు. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్న విషయం తెలిసిందే. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సివుంది.

## అఖిల్ రిసెప్షన్‌లో వైరల్ అవుతున్న మహేశ్ టీషర్ట్..



టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీ అక్కినేని కుటుంబం నుంచి మరో కథానాయకుడు పెళ్లిబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాగార్జున రెండో తనయుడు అఖిల్ వివాహం జైనబ్‌తో జూన్ 6న ఘనంగా జరిగింది. నాగార్జున నివాసంలో ప్రైవేట్‌గా ఈ వివాహం జరుగగా.. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితు లు, సినీతారలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అయితే జూన్ 06న పెళ్లి చేసుకున్న ఈ జంట జూన్ 08న ఆదివారం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా రిసెప్షన్ జరుపుకుంది. ఈ వెడ్డింగ్ రిసెప్షన్ కి సినీ, రాజకీయ ప్రముఖులు తరలి వచ్చారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యామిలీతో పాటు, కేజీఎఫ్ స్టార్ యష్, తమిళ నటుడు సూర్య, వెంకీ అట్లూరి, నాచురల్ స్టార్ నాని తదితరులు వచ్చి ఈ వేడుకలో సందడి చేశారు.

అయితే ఈ వేడుకలో సూపర్ స్టార్ మహేశ్ బాబు ధరించిన టీషర్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. హీర్మేస్ బ్రాండ్ టీషర్ట్ ధరించిన మహేష్ బాబు అఖిల్ రిసెప్షన్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. అయితే మహేశ్ వేసుకున్న టీషర్ట్ గురించి అతడి అభిమానులు ఇంటర్‌నెట్‌లో వెతకడం మొదలుపెట్టారు.

దీని ధర చూస్తే.. 1775 అమెరికాన్ డాలర్లుగా ఉండగా.. ఇండియాలో ఈ టీషర్ట్ ధర దాదాపు రూ.లక్ష 54 వేలుగా ఉంది. కాగా ఈ టీషర్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## చెట్టు చాటుకెళ్లి దుస్తులు మార్చుకోమన్నారు..



దేశానికి గర్వకారణమైన నటీమణుల్లో శోభన ఒకరు. నాట్యానికి జీవితాన్ని అంకితం చేసి, వైవాహిక జీవితాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప కళాకారిణి శోభన. ఇటీవలే ఆమె 'పద్మభూషణ్' పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా తన ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ఇంటరాక్ట్ అయిన శోభన.. కొన్నేళ్ల క్రితం షూటింగ్‌లో తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ' 'కల్కి' సినిమాలో అమితాబ్ సార్‌తో కలిసి నేను నటించిన విషయం అందరికీ తెలిసిందే. కానీ అంతకు ముందే ఆయనతో నేనొక సినిమా చేశా. అయితే.. అందులో నేను హీరోయిన్‌ని కాదు. ఓ ప్రత్యేక గీతంలో నర్తించానంతే. అహ్మదాబాద్‌లో ఆ పాట షూటింగ్ జరిగింది. ఆ రోజును జీవితంలో మర్చిపోలేను.ఆ ఒక్క పాటలోనే నేను చాలా కాస్ట్యూమ్స్ మార్చుకోవాల్సివుంది. అమితాబ్ కోసం ప్రత్యేకంగా కారవాన్ తెప్పించారు. నాకు కారవాన్ లేదు. అమితాబ్ షూటింగ్ అవుడ్డోర్‌లో కావడంతో ఆయన్ను చూసేందుకు జనం విరగబడ్డారు. ఎటు చూసినా జనమే. డ్రెస్ మార్చుకోవాలి ఎలా? చేసేది లేక చిత్రబృందాన్ని అనడిగాను. వారిలో ఓ వ్యక్తి.. 'ఆమె కేరళ నుంచి వచ్చింది.. అక్కడి వాళ్లు దేనికైనా సర్దుకుపోతారు.. ఆ చెట్టు వెనక్కెళ్లి మార్చుకోమను..' అనేశాడు. నాకు కళ్లవెంట నీళ్లు తిరిగాయి. ఆ వ్యక్తి మాట్లాడిన మాటలు వాకీ టాకీలో అమితాబ్ విన్నారు. పట్టరాని కోపంతో కారవాన్ నుంచి బయటకొచ్చి, అతన్ని పిచ్చి తిట్లు తిట్టారు. ఆ క్షణం అమితాబ్‌ని చూస్తే నాకు చెప్పలేనంత భయం వేసింది. చివరకు తన కారవాన్ నాకిచ్చి, ఆయన బయటే కూర్చున్నారు. ఆ క్షణాలు నేనెప్పటికీ మరిచిపోలేను. ఇన్నాళ్లకు మళ్లీ 'కల్కి' సినిమా పుణ్యమా అని ఆయనతో వర్క్ చేసే అవకాశం దొరికింది. లొకేషన్‌లో ఎవరైనా తన వద్దకు వస్తే, లేచి నిల్చొని విష్ చేస్తారాయన. స్టార్‌గా ఇండియాలో అమితాబ్ స్థాయి ఎవరికీ లేదు. కానీ ఆయన ఒదిగి ఉంటారు. సంప్రదాయాలకు, సంస్కృతికి విలువిస్తారు.' అంటూ చెప్పుకొచ్చారు శోభన.


## బికినీలో పీవీ సింధు.. బ్యాడ్మింటన్ స్టార్



ఒలింపిక్ విజేత పీవీ సింధు ప్రస్తుతం ఫామ్ లేక ఇబ్బందిపడుతున్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో 2022లో సింగపూర్ ఓపెన్‌లో గెలిచిన ఈ అమ్మడు ఆ తర్వాత ఏ మేజర్ టోర్నీలో విజేతగా నిలవలేదు. రీసెంట్‌గా జరిగిన మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత షట్లర్.. ఇండోనేషియా ఓపెన్ లోనూ ఉసూరుమనిపించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టుకోల్పోయి రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. ఇదిలావుంటే పీవీ ఆటకు దూరంగా ఉండి పర్సనల్ టైం గడపడానికి తన భర్తతో కలిసి వెకేషన్‌కి చెక్కేసింది. వియత్నంలోని అమనోయిలో తన భర్తతో కలిసి వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది ఈ అమ్మడు. అయితే తాజాగా ఈ బ్యాడ్మింటన్ స్టార్ బికినీలో మెరిసింది. తాజాగా ఈ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఒక మంచి బ్రేక్ కావాలి.. అంటూ ఈ పోస్ట్‌లో రాసుకోచ్చింది.

## సింహం శివుడి రూపంలో.. 'అఖండ 2' టీజర్‌పై థమన్ అప్‌డేట్

నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుల క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'అఖండ 2'. గతంలో రికార్డులు సృష్టించిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 'అఖండ' సృష్టించిన సునామీ తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 తాండవం) పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమే ళాలో కొన్ని కీలక సన్నివేశాలను విజయవంతంగా చిత్రీకరించింది. అంతేకాకుండా, ఇటీవలే జార్జియాలో కూడా షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్నట్లు సమాచారం. అయితే నటసింహం రేపు తన పుట్టినరోజును జరుపుకోబోతు న్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి అప్‌డేట్‌ను పంచుకున్నాడు సంగీత దర్శకుడు థమన్. నేడు సాయంత్రం 6:03 గంటలకు 'సింహం శివుడి రూపంలో' రాబోతుందంటూ అఖండ టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నాడు.



Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460